


RNI : APBIL/2023/86665

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 01 సంచిక : 288 | మంగళవారం 26 నవంబర్ 2024 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-01 ISSUE - 288 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 26 TUESDAY NOVEMBER 2024 | PAGES : 8 | Rs :2-00

# అధికారులకు తెలిసినా .... చర్యలు శూన్యం...

- మామూళ్ల మత్తులో జోగుతున్న అధికారులు : నిర్వీర్యం అయిపోయిన ప్రభుత్వ యంత్రాంగం
- తవ్వేకొద్దీ... బయటపడుతున్న కబ్జాలు : రెవిన్యూ లోనే సింహభాగం అవినీతి
- డబ్బు కోసం ఏ గడ్డి కరవడానికైనా సిద్ధం : ఆక్రమణల ఆధీనంలో ప్రభుత్వ భూములు
- హౌస్ సైట్లకు.... అగ్రికల్చర్ లోన్లు.




రాయల్ జర్నలిజం, రామాపురం, నవంబర్25:- అన్నమయ్య జిల్లా రామాపురం మండలం పాలకుల నిర్వాకం... అధికారుల నిర్లక్ష్యంతో... ప్రభుత్వ స్థలాలు కనుమరుగవు తున్నాయి. రెవిన్యూ నిఘా వ్యవస్థ మామూళ్ల ముసుగులో నిర్వీర్యం కావడంతో ఆక్రమణదారులు ప్రభుత్వ స్థలాలైన వాగులు, వంకలు యదేచుగా ఆక్రమించి సాగులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. రెవిన్యూ యంత్రాంగం చూసి చూడనట్టు వ్యవహరిస్తూ తూతూ మంత్రంగా చర్యలు తీసుకోవడంపై స్థానిక నివాసులు మరియు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రామాపురం మండలం నల్లగుట్ట పల్లి గ్రామం ఎంతో విలువైన ప్రభుత్వ భూములు అక్రమార్కుల చెరువులు చిక్కుకున్నాయి. ప్రభుత్వ భూములను అన్యాగ్రహం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని గతంలో అనేకసార్లు ఉన్నతాధికారులు తెలిపారు. అయినప్పటికీ భూ ఆక్రమణదారులకు అడ్డు అదుపు లేకుండా పోయింది. ఆక్రమణదారులకు కూడా రెవిన్యూ వారు బాగా సహకరిస్తున్నట్టు ఆరోపణలు బలంగా ఉన్నాయి. మండలంలోని నల్లగుంటపల్లి గ్రామం కడప మరియు అన్నమయ్య జిల్లాను కలుపుతూ వెళ్తున్న జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూములకు గిరాకీ పెరగడంతో.... అక్రమాలు భారీగా జరిగాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణలకు బలం చేకూర్చేలా ఎన్నో సంఘటనలు ఎన్నో కథనాలు మనకు కనిపిస్తున్నాయి. అయితే ఇప్పుడు మనం చదవబోతున్న సంఘటన మాత్రం నా భూతో... నా భవిష్యత్తు.... అన్న చందాగా, కొండలు, గుట్టలు, వాగులు, వంకలు, చెరువులను ఎవరో ఒకరికి కట్టబెట్టడం చూసాం... తాము ఎంతో బాధ్యతాయు తమైన విధులు నిర్వర్తిస్తున్నామన్న సంగతి పక్కన పెట్టేసి.... డబ్బు వేటలో పరితెగించిన రెవెన్యూ అవినీతి అధికారులు. ప్రభుత్వ భూములను ఖద్దర్ నాయకులకు కట్టబెట్టి... కూలికెళ్తే కానీ డొక్కాడని నిరుపేదల నోరు కొట్టి... అవినీతి అక్రమాల చరిత్రలో తమకంటూ ఓ ప్రత్యేక పేజీని లిఖించుకున్నారు రామాపురం రెవిన్యూ యంత్రాంగం వారు. వివరాల్లోకి వెళితే నల్లగుట్టపల్లి పల్లి గ్రామ పొలంలోని 473 సర్వే నెంబర్లు 187.74 ఎకరాల విస్తీర్ణం గల ఈ భూమిని వీరబల్లి మండలం వంగిమళ్ల పరిసర ప్రాంతాలలో పవర్ విగ్ ప్రాజెక్టు వెళ్ళుటకు దారికి కేటాయించినట్టు గతంలో ప్రభుత్వ అధికారి ఒక ఉత్తర్వులో తెలపారు. సదరు భూమి కిలోమీటర్ పొడవున ఉన్నందున అటుగా వెళుతున్న హైవే కి ఆనుకొని ఉన్న మిగులు భూమిని ఆక్రమణదారులు కబ్జా చేస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి.అదే గ్రామ పొలంలోని 693 సర్వే నెంబర్ లోని భూమిని సదరు గ్రామస్తులు పశువుల మేపుకోవడానికి వినియోగించుకున్నటువంటి కొండను సైతం వదలకుండా కబ్జాదారులు కాజేసినట్టు సమాచారం, 557 సర్వే నెంబర్ లోని రాయచోటి కడప నేషనల్ హైవే గా ఉన్న సదరు భూమి కూడా ఆక్రమణదారుల వలలో చిక్కుకున్నట్టు సమాచారం, 519 సర్వే నెంబర్లు జగనన్న కాలనీకి ఫోను.... మిగిలిన భూమి మంచి గిరాకీ ఉండడంతో సదరు భూమిని కేటుగాళ్లు కబ్జా చేసినట్టు సమాచారం. ఇలా చెప్పుకుంటూ పోతే వందల సంఖ్యలో ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం అయినట్లు అనేక పత్రిక కథనాలు.... అనేక ఆరోపణలు.... అనేక కంప్లైంట్ లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన స్పందించకపోవడం గమనార్హం.

473 సర్వే నెంబర్లు పవర్ ప్రాజెక్టుకు సంబంధించి ఫోర్ లైన్ రోడ్డు వెళుతుండడంతో ఆ సర్వే నెంబర్లు మిగులు భూమికి మంచి గిరాకీ ఉండడంతో.... ఒక లీడర్ గా చలామణి అవుతున్న ఒక వ్యక్తి కబ్జా చేసి మామిడి మొక్కలు నాటినట్టు సమాచారం. ఇంత జరుగుతున్న ప్రస్తుతం ఎమ్మార్వో మరియు వీఆర్వో అటువైపు కన్నెత్తి కూడా చూడకపో వడం అంతర్యం ఏమిటి అని స్థానికులు చర్చించుకుంటున్నారు. దీనికంతటికి రాజకీయ ఒత్తిళ్లు కారణమని పలువురు ఆరోపిస్తున్నారు. అక్కడ జరుగుతున్నటువంటి కబ్జా వ్యవహారం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న స్థానిక వీఆర్వో గారు అటువైపు కన్నెత్తి చూడలేదు. ఇంత జరుగుతున్నా పాలకులు గానీ ప్రభుత్వ అధికారులు కానీ స్పందించకపో వడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ వ్యవహారంపై అనేక సార్లు పత్రికల్లో కథనాలు వస్తున్నప్పటికీ అధికారులు స్పందిం చకపోవడం పై అంతర్యం ఏమిటని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రామాపురంలో వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూములుగా మార్పు చేయకుండానే అధికారులను చెప్పు చేతుల్లో పెట్టుకుని ఎంచక్కా వెంచర్లు లాగ ఏర్పాటు చేసి ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు వెంచర్నిర్వాహకులు. ఇదేమని ప్రశ్నించే అధికారులు లేకపోవడం చూస్తుంటే వారు అవినీతికి పాల్పడుతున్నారా.... లేక నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారా..... అన్నది అధికారులే తేల్చాల్సి ఉంది. గ్రామంలో 312, 329 ,592 ,593 ,594 అనేక సర్వే నెంబర్లలో హౌస్ సైట్ గా చలామణి అవుతున్న సదరు భూమికి స్థానిక ఎమ్మార్వో గారు వ్యవసాయ భూమిగా పాస్ పుస్తకాలు కొనసాగించడంతో వెంచర్నిర్వాహకులు బ్యాంకుల్లో తనకా పెట్టి లోన్లు తెచ్చుకున్నట్టు సమాచారం. సదరు భూమిపై వెంచర్నిర్వాహకులు బ్యాంకులో అప్పు కట్టకపోతే ప్లాట్లు కొనుగోలు చేసిన పలువురు లబ్ధిదారులు ఇబ్బంది పడతారని స్థానిక నాయకులు ఒక వర్గం వారు హెచ్చరిస్తున్నట్టు సమాచారం. ఇంత అవినీతి జరుగుతున్నా ఆక్రమణదాలకు హెచ్చరించాల్సింది పోయి... సహకరిస్తున్నది రెవిన్యూ వారు కాదా అనే స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సదరు గ్రామంలోని 392 ,329 ,592 ,593 ,594 సర్వే నెంబర్లలోని హౌస్ సైట్లకు కూడా అగ్రికల్చర్ లోన్లు ఇవ్వడం అంతర్యం ఏమిటి అని ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా ఒకరి స్వలాభం కోసం కాకుండా అక్కడ ఉన్నటువంటి బడుగు బలహీన వర్గాలను మరియు పశువుల కాపరులను, దృష్టిలో ఉంచుకొని ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుచున్నారు. దీనిపై అధికారులు ఆక్రమణదారులకు సహకరిస్తారో... లేదా ఆక్రముల నుంచి ప్రభుత్వ భూములను రక్షిస్తారో... ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

# సీఎం చంద్రబాబును కలిసిన చాగంటి

అమరావతి : ఏపీలో తాజాగా విద్యార్థుల నైతిక విలువల ప్రభుత్వ సలహాదారుగా కేబినెట్ హోదాతో నియమితులైన ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు ఇవాళ సీఎం చంద్రబాబు, ఆయన కుమారుడు, ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ తో విడివిడిగా భేటీ అయ్యారు. తాజాగా సలహాదారుగా బాధ్యతలు చేపట్టిన ఆయన వీరిద్దరినీ మర్యాదపూర్వ కంగా కలుసుకున్నారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు, లోకేష్ ఆయనకు కర్తవ్య బోధ చేశారు.ముందుగా విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ ను చాగంటి కోటేశ్వరరావు కలిశారు. రాష్ట్రంలో తాజా పరిస్థితులపై చర్చించారరు. విద్యార్థుల్లో మహిళలు, పెద్దలు, గురువులపై గౌరవం పెంపొందించేలా ప్రత్యేకంగా పాఠ్యాంశాలు రూపొందించాలని నిర్ణయించామని, ఇందుకు మీ వంటి పెద్దల అమూల్యమైన సలహాలు అవసరమని లోకేష్ తెలిపారు. దీనికి స్పందనగా విద్యార్థుల్లో నైతిక




విలువలు, సత్ప్రవర్తన పెంపొందిం చేందుకు తమ వంతు సలహాలు, సహకారం అందిస్తానని చాగంటి కోటేశ్వరరావు తెలిపారు. అనంతరం సీఎం చంద్రబాబుతో సలహాదారు చాగంటి భేటీ అయ్యారు. వీరి భేటీలో భారతీయ కుటుంబ వ్యవస్థ గొప్పతనాన్ని నేటితరం తెలుసుకోవాల్సిన అవసరం ఉందని చంద్రబాబు తెలిపారు. ప్రపంచంలో మరే దేశానికి లేని ఉన్నతమైన సంస్కృతి, సాంప్రదాయాలు మన సొంతం అని, వాటిని ఈ తరానికి, భవిష్యత్ తరాలకు అందించాలని అన్నారు. మహిళలను గౌరవించడం, పెద్దలు, తల్లితండ్రుల మాటలకు విలువ ఇవ్వడం వంటివి యువతకు నేర్పించాలన్నారు. మారుతున్న కాలంలో అనేక అంశాలు విద్యార్థులు, యువతపై దుష్ప్రభావం చూపుతున్నాయని నైతిక విలువల పతనానికి ఇవి కారణం అవుతున్నాయని అన్నారు. సుమతీ-వేమన శతకాలు, నీతి కథలు, మంచి మాటలు, ప్రత్యేక క్లాసుల ద్వారా విద్యార్థులు, యువతలో విలువలు పెంచేందుకు ప్రయత్నం చేస్తామని, విద్యాశాఖలో చేపట్టే కార్యక్రమాలపై ఇప్పటికే మంత్రి లోకేష్‌తో చర్చించానని చాగంటి కోటేశ్వరావు తెలిపారు.

# జీహెచ్ఎంసీలో హౌసింగ్ సొసైటీలకు సుప్రీంకోర్టు షాక్!

అమరావతి:అధికారులు, ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టు సొసైటీలకు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వాలు భూములు కేటాయించిన విషయం తెలిసిందే. అయితే, తాజాగా ఆ భూ కేటాయింపులను సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఈ మేరకు సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం తీర్పునిచ్చింది.కాగా, జీహెచ్ఎంసీ పరిధిలో హౌసింగ్ సొసైటీలకు ప్రభుత్వాలు భూ కేటాయింపులు చేయడాన్ని సవాల్ చేస్తూ రావు బీ చెలికాని సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. తాజాగా పిటిషన్‌పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు భూ కేటాయింపులను రద్దు చేస్తూ తుది తీర్పును వెల్లడించింది.ఇక ఇటీవల జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలో సభ్యులకు రేవంత్ రెడ్డి సర్కార్ ఇళ్ల స్థలాలు కేటాయించిన సంగతి తెలిసిందే. సెప్టెంబర్ 8న హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఇళ్ల స్థలాల కేటా యింపు పత్రాలను సీఎం అందజేశారు. అయితే తాజాగా వెలువడిన సుప్రీంకోర్టు తీర్పుతో హౌసింగ్ సొసైటీలు పొందిన ఈ భూముల విషయమై సందిగ్ధత నెలకొంది.

# సుప్రీంకోర్టులో విజయపాల్‌కు ఎదురుదెబ్బ



అమరావతి: నరసాపురం మాజీ ఎంపీ, ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో సీఐడీ మాజీ అదనపు ఎస్పీ విజయ్‌పాల్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తనపై నమోదైన కేసును కొట్టివే యాలన్న ఆయన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో నేడు విచారణ జరిగింది. సుదీర్ఘ వాదనల అనంతరం జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ ప్రసన్న బి. వరాలేతో కూడిన ధర్మాసనం విజయ్‌పాల్ పిటిషన్‌ను కొట్టివేసింది. సీబీఐ కస్టడీలో తనపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన అధికారులపై కేసు నమోదు చేయాలంటూ రఘురామ రాజు ఇటీవల గుంటూరులో ఫిర్యాదు చేశారు. ఈ కేసులో అప్పటి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, సీఐడీ డీజీ సునీల్, ప్రభుత్వాసుపత్రి సూపరిం టెండెంట్ డాక్టర్ ప్రభావతిని నగరపాలెం పోలీసులు నిందితులుగా చేర్చారు. ఈ కేసులో ముందస్తు బెయిలు కోసం గత నెలలో హైకోర్టును ఆశ్రయించగా విజయ్‌పాల్‌కు అక్కడ ఎదురుదెబ్బ తగిలింది. బెయిలు ఇచ్చేందుకు కోర్టు నిరాకరించింది. తాజాగా, తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ సుప్రీంకోర్టును ఆశ్రయించగా అక్కడ కూడా నిరాశే ఎదురైంది.



# వచ్చే నెల రెండు ప్రయోగాలను చేపట్టనున్న ఇస్రో

అమరావతి: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో వరుస విజయాలతో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. వచ్చే నెల ఇస్రో రెండు రాకెట్ ప్రయోగాలను చేపట్టనుంది. డిసెంబర్ 4న పీఎస్ఎల్వీ సీ59, డిసెంబర్ 24న పీఎస్ఎల్వీ సీ60 రాకెట్లను ప్రయోగించడానికి సిద్ధమవుతోంది. శ్రీహరికోట షార్ లోని ప్రయోగ వేదికకు సంబంధించిన మొబైల్ సర్వీస్ టవర్ లో పీఎస్ఎల్వీ సీ59 రాకెట్ అనుసంధానం పనులు జరుగుతున్నాయి. పీఎస్ఎల్వీ ఇంటిగ్రేషన్ బిల్డింగ్ లో పీఎస్ఎల్వీ సీ60 అనుసంధానం పనులు కొనసాగు తున్నాయి. పీఎస్ఎల్వీ సీ59 రాకెట్ ద్వారా యూరోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన ప్రోభా-3 అనే ఉపగ్రహంతో పాటు మరో నాలుగు చిన్నతరహా ఉపగ్రహాలను వాణిజ్యపరంగా ప్రయోగించనున్నారు. డిసెంబర్ 24న జరిగే పీఎస్ఎల్వీ సీ60 ద్వారా రిశాట్-1బీ అనే ఉపగ్రహంతో పాటు మరో నాలుగు వాణిజ్యపరమైన ఉపగ్రహాలను ప్రయోగించబోతున్నారు.

# పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం..

## విపక్షాల రచ్చతో ఎల్లుండికి వాయిదా



న్యూఢిల్లీ : పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. విపక్షాల నినాదాల మధ్య లోక్‌సభ, రాజ్యసభల్లో ప్రొసీడింగ్స్ మొదలయ్యాయి. అయితే అదానీ లంచం వ్యవహారంపై చర్చ చేపట్టాలంటూ విపక్ష ఎంపీలు నినాదాలు చేయడంతో ఉభయ సభలు ఒక రోజంతా వాయిదా పడ్డాయి. దీంతో ఉభయ సభలు తిరిగి బుధవారం ప్రారంభమవనున్నాయి. సమావేశాలు ప్రారంభమవగానే ప్రతిపక్ష పార్టీల ఎంపీలు నినాదాలు మొదలు పెట్టారు. దీంతో నిమిషాల వ్యవధిలోనే మధ్యాహ్నం 12 గంటలకు సభలు వాయిదాపడ్డాయి. తిరిగి ప్రారంభమైన తర్వాత కూడా నినాదాలు కొనసాగడంతో ఒక రోజంతా వాయి పడ్డాయి. రాజ్యాంగ దినోత్సవం సందర్భం గా మంగళవారం లోక్‌సభ, రాజ్యసభ సమావేశాలను నిర్వహించడం లేదని ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు.పార్లమెంట్ శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్ హౌస్‌లో సభలో విపక్షాల వ్యూహాన్ని నిర్ణయించేందుకు ఇండియా కూటమికి చెందిన పార్టీల ఫ్లోర్ లీడర్లు సమావేశమయ్యారు. 'మణిపూర్ అంశాన్ని ఉభయ సభల్లో లేవనెత్తాలని కోరామని కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ తెలిపారు. మణిపూర్‌లో శాంతిభద్రతలతో పాటు దేశంలో నిరుద్యోగ సమస్య, ఉత్తర భారతంలో కాలుష్య పరిస్థితితో పాటు పలు అంశాలపై మాట్లాడతామన్నారు. మరోవైపు జాయింట్ పార్లమెంటరీ కమిటీ పదవీకాలాన్ని పొడిగించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను అభ్యర్థించాయి. కమిటీ తన పరిధిలోని కీలకమైన విషయాలను క్షుణ్ణంగా పరిశోధించి, చర్చించడానికి మరింత సమయాన్ని ఇవ్వాలని కోరాయి. కాగా ఈ పార్లమెంట్ సమావేశాలు డిసెంబర్ 20 వరకు కొనసాగనున్నాయి. వక్ఫ్ చట్టం (సవరణ) బిల్లుతో సహా పలు కీలక బిల్లులపై చర్చించనున్నారు. పార్లమెంట్ పరిశీలన కోసం ప్రభుత్వం మొత్తం 16 బిల్లులను లిస్టింగ్ చేసింది.

రాయల్ జర్నలిజం
దినపత్రిక ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## మంచు కురిసే వేళ !

రుతువులు కావ్యానికి కథావస్తువు. వివిధ రుతువుల్లో ప్రజాజీవితంలో సూక్ష్మమైన భేదాలు ఎలా వాటిల్లుతాయి, ఆచార వ్యవహారాలు ఎలా వుంటాయన్న విషయాలతో కూడి వుంటుంది. రుతువర్ణన అనగానే కాళిదాసు రుతుసంహారం వెంటనే స్ఫురిస్తుంది. కాళిదాసు, విశ్వనాథ 'రుతుసంహారం' పేరుతో ప్రకృతిని వర్ణిస్తే% శేషేంద్రశర్మ 'రుతుఘోష' మరో ప్రత్యేకతను సంతరించుకుంది. చలి మొదలయ్యే రుతువు హేమంతం. ఈ రుతువులో మంచు కురుస్తుంది. మార్గశిర, పుష్య మాసములు అంటే, ఆంగ్ల నెలల ప్రకారం నవంబర్ నుండి జనవరి మధ్యలో వుండే కాలం. మాఘ, పాల్గుణ మాసములు శిశిర రుతువు. జనవరి నుంచి మార్చి మధ్యలో వచ్చే ఈ రుతువులో చలి అధికంగా వుంటుంది. వణికించే చలిని, కురిసే మంచును, కనువిందు చేసే ఉషోదయాన్ని నాటి కాళిదాసు నుంచి నేటి కవుల వరకు అక్షర రూపం ఇస్తూనే వున్నారు. కళాకారులు కేన్వాస్‌లపై రంగులు అద్దుతూనే వున్నారు. 'కప్పుకునేందుకు వెచ్చని దుస్తులు/ కాచుకొనేందుకు నిప్పుల కుంపటి/ శీతగాలి చొరబడని ఇంటిగదులు/ వేడెక్కించే జవరాండ్ర పయోధరాలు' అంటూ 'రుతుసంహారం'లో వర్ణిస్తే% 'చలి పులివోలె దారుల పచారులు చేయుచు నుండ ఊరికా/ వల పెను మట్టి కింద నెలవంకయె దీపముగా పరున్న పే/ దల పసిపాప లెవ్వరికి తప్పు దలంచిరి కాలమే హలా/ హలమయి పోయి ఆ శిశు వులాకలితో చలితో నశింపగన్'% అంటూ రుతువుల సామాజిక ప్రభావాన్ని శేషేంద్రశర్మ వర్ణించారు తన 'ఋతు ఘోష'లో.'కమ్ముకొన్న దట్టమైన మంచు కారణంగా/ సూర్యుడు ఉదయించిన సంగతి/ పక్షుల కిలకిలరావాల ద్వారా మాత్రమే తెలుస్తోంది' అంటాడో కవి. ఆంధ్రా కాశ్మీర్‌గా కనువిందు చేసే చింతపల్లి, లంబసింగి ప్రాంతాలు దట్టమైన పొగమంచు పొరలచాటున కనిపించే అందమైన పర్వతాలు, లోయలు కాశ్మీర్‌ను తలపిస్తాయి. ఆహ్లాదకరంగా కనిపించే దట్టమైన పొగమంచు మాటున కనిపించని కాలుష్యం కాచుకొని వుంటున్నది. అటు కాలుష్యం% ఇటు పొగమంచుతో దేశంలోని చాలా నగరాలు ఢిల్లీ బాటలో పయనిస్తున్నాయి. వాహనాలు, పరిశ్రమల నుంచి వచ్చే కాలుష్యంతో నగరాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. దేశంలోని మహానగరాల గాలి కాలుష్యాన్ని కట్టడి చేయడానికి నిర్దిష్ట ప్రణాళికలు లేవు. పెరుగుతున్న చలి తీవ్రత, పొగమంచుకు వాయు కాలుష్యం తోడై% మరింత ప్రమాదకరంగా మారుతున్నది. రాబోయే రోజులలో చలి తీవ్రత మరింత పెరుగుతుందని, సాధారణం కంటే అధికంగా వుంటుందని వాతావరణశాఖ హెచ్చరిస్తోంది. ఇప్పటికే దేశ రాజధాని ఢిల్లీ కాలుష్య కోరల్లో విలవిలలాడుతోంది. వాతావరణ కాలుష్యం వల్ల ప్రపంచవ్యాప్తంగా ప్రతి యేటా 70 లక్షల మందికి పైగా మరణిస్తున్నారని, ఈ సంఖ్య భారత్‌లో 16 లక్షలకు పైగా వుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. వాయు కాలుష్యం నేరుగా వయస్సుపైనా ప్రభావం చూపుతోందని మరో అధ్యయనం చెబుతోంది.చలి తీవ్రత క్రమేపీ పెరిగి, ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. వాతావరణ పరిస్థితుల్లో మార్పులు సంభవిస్తున్నాయి. ఇది కేవలం అసౌకర్యానికి సంబంధించిన విషయం కాదు. మానవ ఆరోగ్యానికి వినాశకరమైన పరిణామాలను కలిగించే అంశంగా చూడాలి. గాలిలో పెరిగిన కాలుష్యం% అనారోగ్యానికి కారణమౌతోంది. ప్రత్యేకించి వృద్ధులు, చిన్నపిల్లలు, ఇప్పటికే శ్వాస సంబంధిత వ్యాధులతో బాధపడేవారికి ఇది మరింత ప్రమాదకరం. జలుబు, దగ్గు, జ్వరం, ఒళ్లు నొప్పులు ఇన్‌ఫ్లూయెంజా లక్షణాలు వుంటాయని, తగిన జాగ్రత్తలు అవసరమని వైద్యులు చెబుతున్నారు. చిన్నపిల్లలు, గర్భిణీలు, వృద్ధులు, శ్వాస సంబంధిత ఇబ్బందులున్నవారు ఈ సీజన్‌లో జాగ్రత్తగా వుండాలని వైద్య ఆరోగ్య శాఖ హెచ్చరిస్తోంది. గాలి కాలుష్యంవల్ల న్యుమోనియా కేసులు పెరుగుతున్నాయని ఆరోగ్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'చలి అనేది శారీరక సమస్య మాత్రమే కాదు, మానసిక, శారీరక భావోద్వేగ సమస్య కూడా' అంటారో మానసిక శాస్త్రవేత్త. మంచు దుప్పటి కప్పుకున్న ప్రకృతి రమణీయంగా, ఆహ్లాదకరంగానే వుంటుంది. దాని వెనుక పొంచివున్న కాలుష్యం, పొగమంచు, చలి తీవ్రత మనిషికే కాదు, జంతువులకు కూడా ముప్పుగా పరిణమిస్తోంది. దీన్ని ఈ రుతువులో వచ్చే చిన్న సమస్యగా కాకుండా% ప్రజల ఆరోగ్య సమస్యగా భావించి, ప్రభుత్వాలు అవసరమైన చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా సామాన్య ప్రజలకు అవగాహన కల్పించాలి.

# స్వచ్ఛందంగా రక్తదానం చేయాలి

## హెల్పింగ్ హాండ్స్ బ్లడ్ ఆర్గనైజషన్ నేషనల్ బ్లడ్ ప్రమోటర్ డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్

రాయల్ జర్నలిజం,రాయచోటి, నవంవర్25: ప్రాణాపాయ స్థితిలో వున్న వారికి స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ పిలుపునిచ్చారు. ఆయన అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం దీపా బ్లడ్ బ్యాంక్ నందు రాయచోటి కి చెందిన యువత ఆధ్వర్యంలో 300 వ రక్తదానం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మందికి సరైన సమయాలలో రక్తం దొరకక అవస్థలు పడుతూ ప్రాణాలు కోల్పోవాల్సిన దుస్థితి ఉందన్నారు. ఇటువంటి సందర్భంలో ఎంతో మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం చాలా హర్షణీయమన్నారు .అదే విధంగా బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేసి రక్తాన్ని నిల్వ ఉంచి అవసరం అయ్యే వారికి రక్తం అందజేస్తున్న బ్లడ్ బ్యాంక్ వారిని కూడా ప్రసాద్ బాబు గారు అభినందించారు.18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చన్నారు.రక్తం దానం చేయడం వల్ల ఇంకా ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు ఇటువంటి సేవా కార్యక్రమాలు చేసి ప్రజల మన్ననలను పొందాలని వారు ఆకాక్షించారు .అనంతరం రక్తం నిల్వలు తదితర అంశాలపై దీప బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులను అడిగి ఆయన తెలుసుకొన్నారు.ఆయన కు నిర్వహకులు ఘనస్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మహమ్మద్, షైక్ అజ్జాస్,సమీర్, సనాన్, షాహింషా తదితరులు రక్త నిధి సిబ్బంది పాల్గొన్నారు.





# అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమం



లక్కిరెడ్డిపల్లె రాయల్ జర్నలిజం ( అన్నమయ్య జిల్లా) మండలంలోని నామాల గుం%తి%టపై వెలసిన శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం అయ్యప్ప భక్తులకు దాతలు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి సతీమణి మాధవి, లక్కిరెడ్డిపల్లె సాక్షి విలేఖరి నరసింహరాజు కుమారుడు జైవర్ధన్ రాజు, విశ్వ భారతి హై స్కూల్ కరస్పాండెంట్ గంగాధర్ రాజు సతీమణి కల్పన ల జన్మదిన సందర్భంగా అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు శివ శంకర్ రెడ్డి గురు స్వాములు వెంకటేష్, సుధీర్ కుమార్, బుజ్జి లు తెలిపారు. ఈ సందర్భంగా అయ్యప్ప ఉత్సవ విగ్రహానికి పూజాతి కార్యక్రమాలు నిర్వహించి, అయ్యప్ప మాలధారణ భక్తులకు తీర్థ ప్రసాదాలను అం దజేశారు. ప్రతి ఏడాది కార్తీక మాసం మొదలుకొని సంక్రాంతి వరకు నామాల గుట్టపై దాతల సహకారంతో అయ్యప్ప మాలధారణ భక్తులకు అన్నదాన కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ఇంత గొప్ప కార్యక్రమానికి దాతలు ముందుకు వచ్చి అన్నదానాన్ని ఏర్పాటు నా చేయడం అభినందనీయమని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్తిక చివరి సోమవారం శ్రీ చంద్ర శేఖర స్వామి ఆలయం నందు కార్తీక దీపోత్సవం


## కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం దీపాలు వెలిగించి మొక్కలు చెల్లించుకున్న మహిళలు




రామసముద్రం నవంబర్ 25 రాయల్ జర్నలిజం. రామసముద్రం మండలం పరిధి లోని మండల కేంద్రంలోని దిగవపేటలో శ్రీ చంద్ర శేఖర స్వామి ఆలయం నందు, శ్రీ లక్ష్మీ జనార్ధన స్వామి ఆలయ ముందున్న టువంటి శ్రీ వాలీశ్వర స్వామి ఆలయం నందు మగవాడిలో వెలసి ఉన్న శ్రీ పుండలీశ్వర స్వామి ఆలయం నందు సోమవారం అంగరంగ వైభవంగా కార్తీక దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. మహిళలు భారీ సంఖ్యలో ఉపవాసాలతో కేదేశ్వర స్వామి వ్రతాన్ని నోముకున్నారు. అనంతరం రాత్రిపూట ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించి మొక్కలు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రాంగణం దీపాల కాంతుల వెలుగులలో కళకళలాడాయి. శ్రీ చంద్ర శేఖర స్వామి ఆలయము నందు కోనేరు మెట్ల పైన మహిళలు దీపాలు వెలిగించి మొక్కలు చెల్లించుకున్నారు. ఆలయావరణ నందు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రిపూట సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా చెక్కభజన కోలాటాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డిఎస్పి కొండయ్య నాయుడు, సిఐ రమేష్



రామసముద్రం.నవంబర్ 25, రాయల్ జర్నలిజం: రామసముద్రం మండల పోలీస్ స్టేషన్ ను సోమవారం మదనపల్లి డిఎస్పి దర్బార్ కొండయ్య నాయుడు మరియు సిఐ రమేష్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది వారికి విధి నిబంధనలతో మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. మరియు డిఎస్పి స్టేషన్లోని రికార్డులు పరిశీలించారు.అనంతరం పెండింగ్లో ఉన్న కేసులు గురించి ఆరా తీసి వెంటనే పరిష్కరించాలన్నారు. ఎలాంటి నిషేదిత వస్తువులు సరిహద్దులు దాటి లోనికి ప్రవేశించకుండా గట్టి నిఘా ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటసుబ్బయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపిడిఓ భాను ప్రసాద్



రామసముద్రం.నవంబర్ 25 రాయల్ జర్నలిజం. రామసముద్రం మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఎంపిడిఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లలు రిజిస్టర్ పరిశీలించారు. అంగన్వాడీ టీచర్ ను వివరాలు అడిగితెలుసుకున్నారు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలు,పిల్లలకు సరైన టైమ్ కి పాలు,పిండి, బియ్యం గుడ్లు పంపిణీ సరైన టైమ్ ఇస్తున్నారా అని వారిని అడిగారు. పిల్లలను శ్రద్దగా చూసుకోవాలన్నారు. రిజిస్టర్ లో గర్భిణీ స్త్రీ లు, బాలింతలు, పిల్లలు ఎంత మంది ఉన్నారో గ్రామ సర్వే చేయాలన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్నా భానుప్రసాద్, సి డి పి ఓ సుజాత, సూపర్ వైజర్ చంద్రకాంతమ్మ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లి టౌన్ బ్యాంకు చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మండల టిడిపి నాయకులు



రామసముద్రం.నవంబర్25 రాయల్ జర్నలిజం: అన్నమయ్య జిల్లా మదనపల్లి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ ఎన్నికలు ఇటీవల ఏకగ్రీవం కావడంతో నూతన టౌన్ బ్యాంక్ చైర్మన్ గా నాదెళ్ల విద్యాసాగర్ ఎన్నికైన సందర్భంగా మండల టిడిపి నాయకులు ఆయనకు పుష్పగుచ్చం అందించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల మాజీ జడ్పిటిసి శివశంకర్, మాజీ టిడిపిపార్టీ అధ్యక్షులు కృష్ణంరాజు, డాక్టర్ జి. శివకుమార్ రెడ్డి హొటల్ నారాయణ, మండల వడ్డెర సంఘం అధ్యక్షులు రెడ్డప్ప, జిల్లా వడ్డెర ఉపాధ్యాక్షులు వాల్లెప్ప, వాల్మీకి కిట్ట,చలపతి నాయుడు, టేకుపల్లి రమణ, ఇలియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న కానిస్టేబుల్ జగన్



రాయల్ జర్నలిజం రాయచోటి నవంబర్ 25,రాయచోటి పట్టణంలోని అర్బన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్స్ జగన్,హొంగార్డ్ మధు తన మానవతా హృదయాన్ని చాటుకున్నారు. రాయచోటి పట్టణంలో నిన్నటి దినం రాత్రి పెట్రోలింగ్ సమయంలో భిక్షాటన చేస్తూ ఫ్లాట్ ఫామ్ మరియు రోడ్డు డివైడర్లపై చలిలో నిద్రిస్తున్న వారిని చూసి తమ హృదయం చలించిపోయి దుప్పట్లను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రాత్రి సమయాలలో చలిలో వారు పడుతున్న అవస్థలు చూసి తమకు ఉన్నంతలో దుప్పట్లు పంపిణీ చేశామని తెలిపారు....

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు అధికారులు తక్షణమే పరిష్కరించాలి: బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) నవంబర్ 25 : ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు, సమస్యలను అధికారులు తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు అర్జీల ద్వారా మా సమస్యలు పరిష్కరిం చాలంటూ కలెక్టర్ కు విన్నవించారు. తన పరిధిలోని వాటికి ఆయన తక్షణమే పరిష్కార మార్గం చూపారు. మిగిలిన వాటిని తక్షణమే పరిశీలించి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికా రులకు పురమాయించారు. బాధ్యతతో పనిచేయాలని మార్గ నిర్దేశం చేశారు. గృహాల జియో ట్యాగింగ్ ప్రక్రియ రెండు రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ హెచ్చరించారు. జియో ట్యాగింగ్ పై నిర్లిప్తంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదన్నారు. జియో ట్యాగింగ్ ప్రక్రియలో అత్యంత వెనుక బాటలో ఉన్న ఆరుగురు ఎంపీడీవోలకు షోకాజ్ నోటీసు ఇవ్వాలని ఆదేశించారు.రీ సర్వే ఆయా గ్రామాలలో లక్ష్యం మేరకు పూర్తి చేయాలని ఆన్ లైన్ ద్వారా జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. నాణ్యతా ప్రమాణాలతో సర్వే నిర్వహించాలన్నారు. రీ సర్వే పై పలు ఫిర్యాదులు వస్తున్నాయని, తక్షణమే పరిష్కరిం చాలన్నారు. రెవెన్యూ అధికారులు సక్రమంగా స్పందించకపోవడంతో సమస్యలు పరిష్కారం కావడంలేదని, పదుల సంఖ్యలో పునరావృతం అవుతున్నాయని చెప్పారు. ఆర్డీవోల పర్యవేక్షణ కొరవడిందన్నారు. రెవెన్యూశాఖ మంత్రి ఉన్న బాపట్ల జిల్లాలోనే నిర్లిప్తంగా ఉంటే సహించేది లేదన్నారు. అధికారులు బాధ్యతతో పనిచేయాలని హెచ్చరించారు.



# మున్సిపాలిటీలో అవినీతి, అక్రమాలు జరిగితే ఉపేక్షించేదిలేదు

## బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) నవంబర్ 25 : బాపట్ల మున్సిపాలిటీ అభివృద్ధిపై సమీక్షా సమావేశం సోమవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగింది.మునిసిపాలిటీలోని ఉద్యోగులు జవాబుదారితనం, బాధ్యతతో పారదర్శకంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చెప్పారు. మున్సిపాలిటీ నుంచి ప్రజలకు మంచి సేవలు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజల సంతృప్తిని మరింత పెంచేలా చూడాలన్నారు. మీరు ప్రభుత్వం నుంచి వేతనాలు తీసుకుంటున్నం దుకు కష్టపడి పని చేయండి, మంచి పేరు సంపాదించుకోవాలని హెచ్చరించారు. చట్టబద్ధంగా పన్నులు చెల్లించడానికి వచ్చే పౌరుల నుంచి నగదు వసూలు చేయడం దుర్మార్గమైన చర్య అని అసహనం వ్యక్తం చేశారు. పలు ఆరోపణలు వస్తున్నాయని, ఉద్యోగులు పద్ధతి మార్చుకోకపోతే ఇంటికి వెళ్లడం తప్పదన్నారు. పట్టణంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరి ష్కరిం చడానికి రెండో చెరువు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలి పారు. స్వచ్ఛ భారత్ మిషన్ కింద ప్రజల అవసరా లకు తగినట్టుగా సామాజిక మరుగుదొడ్లు నిర్మించాలని కలెక్టర్ చెప్పారు. పారిశుద్ధ్యం లేక దోమలు వ్యాప్తి చెందుతున్నాయని, తద్వారా ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు. మురుగునీటి కాల్వలు పూడిక తీత లేక, ఎక్కడబడితే అక్కడ చెత్త ఉండడంతో పట్టణంలో దుర్గంధం వెదజల్లుతున్నన్నారు. రహదారులు, మురుగునీటి వ్యవస్థ నిర్వహణ సమర్ధంగా చేపట్టాలన్నారు. మెప్మాలో పలు ఆరోపణలు వస్తున్నాయని, తప్పులు చేస్తే ఎవరిని ఉపేక్షించబోమన్నారు. పురపాలక సంఘంలోని అధికారులు ఉద్యోగులు నిబద్ధతతో పనిచేసే ప్రజలకు మంచి సేవలు అందించాలని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. ప్రజలకు మంచి సేవలతో మేలు చేయాలనే దృక్పథంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతను గుర్తించి అధికారులు నిబద్ధతతో విధులు నిర్వహించాలన్నారు. పలు విభాగాల వారీగా ఆయన సమీక్షించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ గాంధి కాలని వాసులకు ఇళ్ళస్థలాలకు మరియు స్మసానాలకు అర్జించిన డిబిఆర్సి




రాయల్ జర్నలిజం ( బాపట్ల ) నవంబర్ 25 : కొద్దిపాటి వర్షానికి స్థానిక రాజీవ్ గాంధి కాలని వాసులు దుర్భర జీవనం సాగిస్తున్నారని బాపట్ల డిబిఆర్సి సిటి కోఆర్డినేటర్ నూతలపాటి శ్రీలత అన్నారు. సోమవారం స్థానిక జిల్లా కలక్టరేట్ లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కారం వేదిక కార్యక్రమం లో నూతలపాటి శ్రీలత రాజీవ్ గాంధీ కాలని 3వ వార్డు ఎస్టి యానాదులకు నివేశ స్థలాలు మూలపాలెం పంచాయితి కాలని, గాదే వెంకట రెడ్డి కాలని వాసులకు స్మశాన వాటికకు స్థలం ఏర్పాటు చేయవలసినదిగా జిల్లా కలక్టర్ కు అర్జి పెట్టినట్లుగా శ్రీలత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజీవ్ గాంధి కాలని 3వ వార్డు ఎస్టి యానాదులు వెస్ట్ పిక్కర్స్ గా జీవనం సాగిస్తున్నారు. ఇక్కడ జీవిన్చేవారందరు కుడా నిరుపేధాలని, వీరు చెరువు కట్టలపై గత 30 సంవత్సరాలుగా టార్పాలిని పట్టాలు, గోతాలను కప్పుకొని తాత్కాలిక నివాసాలను ఏర్పాటు చేసుకున్నారని, గత సంవత్సరం డిసంబర్ నెలలో వచ్చిన వరద సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజీవ్ గాంధి కాలనీ ని సందర్శించిన సమయం లో వారి దుస్థితిని చూసి వారికి ఇళ్ళస్థలాలను ఇస్తామని వాగ్దానం చేసియున్నారని తెలిపారు. చిన్నపాటి వర్షం పడినా కాని ఇళ్ళల్లోకి నీరు చేరడం తో రోజురోజుకి వారి జీవన శైలి దుర్భరంగా ఉంటున్న కారణంగా రాజీవ్గాంధీ కాలనీలో నివాశం ఉంటున్న వారికి కలక్టర్ ని ఇళ్ళ స్థలాల ను ఇప్పించిన వలసినదిగా, అదే విధంగా మూలపాలెం పంచాయితి కాలనీ, గాదే వెంకటరెడ్డి కాలనీ లో తీవ్రంగా బాదిస్తున్న మరి ఒక సమస్య స్మశాన వాటిక అని అక్కడ నివసిస్తున్న 60 కుటుంభాల వారందరు కుడా ఎస్టి యానాదుల చేపల వేట, వ్యవసాయ కూలీలు మరియు యలకలకు బుట్టలు పెట్టడం వీరి జీవన ఉపాధి. గాదే వెంకట రెడ్డి కాలనీ లో ఎవరైనా మరణించిన సమయంలో రోడ్డుకి అవతల కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని, కార్యక్రమం అనంతరం కుక్కలు శవాలను పైకి లాగి పీక్కుతినడం చాలా బాధగా ఉందని, కావున ఈ సమస్యను పరిష్కరించవలసిందిగా జిల్లా కలక్టర్ కు అర్జి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో డిబిఆర్సి బాపట్ల సితికో ఆర్డినేటర్ శ్రీలత తో పాటు రాజీవ్ నగర్ కాలని వాసులు మరియు గాదే వెంకట రెడ్డి కాలనీ వాసులు పాల్గొన్నారు.

# అసైన్డ్ భూముల్లో భూ బకాసురులు







రాయల్ జర్నలిజం (ఒంటిమిట్ట)నవంబర్ 25జి తహసిల్దార్ కార్యాలయంలో నిరసన తెలుపుతున్న నిరపేదాల మరము కూటమి తెలుగుదేశం పార్టీ ఒంటిమిట్ట మండల ంలోని పెన్న పేరూరు గ్రామ పొలంలో 2013 సంవత్సరంలో దాదాపు 150 మందికి పైగా అసైన్డ్ కమిటీలో నిరుపేదలకు భూ కేటాయింపు జరిగినది. కానీ భూ కేటాయింపు లో సరిహద్దులు చూపకపోవడం వంటివి జరిగినాయి. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వైసిపి కి చెందిన భూ బకాసురులు ఇంకా చలామణి అవుతున్నారు . మండలంలో వైసీపీ ఆగడాలు గత ప్రభుత్వంలో చేసింది కాక ప్రస్తుత ప్రభుత్వంలో వైసిపి నాయకులు భూఆక్రమణలు ప్రతిరోజు మండలంలో ఏదో ఒక చోట చేస్తూనే ఉన్నారు వీటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని వైసీపీ నాయకుల ఆగడాలను అరికట్టాలని డిమాండ్ చేస్తున్నాం.అలాగే ప్రభుత్వ అధికారులు వైసిపి మత్తులో నుంచి వైద్యులగాలని కోరుతున్నాం.కానీ నిరుపేదలకు కేటాయించిన సర్వే నెంబర్లలో భూ బకార్సులు ఆక్రమించుకోవడంతో నిరుపేదలు విలవిల తహసిల్దార్ కార్యాలయంలో దగ్గర నిరసన వ్యక్తం చేస్తున్నారు.పెన్న పేరూరు గ్రామ పొలంలో కేటాయించిన నిరుపేదలకు ప్రభుత్వం నుంచి వస్తున్న ప్రతి సంక్షేమ పథకాలు రైతు భరోసా,పంట బీమా,గవర్నమెంట్ నుంచి సబ్సిడీలు అందుతున్నాయి. అసైన్డ్ కమిటీలో పొందిన నిరుపేదలకు వారి కొంతమందికి 1 బి,అడంగల్,పాస్ పుస్తకాలు మరియు రైతు భరోసా కొంతమందికి వస్తున్నాయి కానీ,సబ్ డివిజన్ కాలేదు.ఎన్నిసార్లు రెవెన్యూ అధికారులకు మరియు రెవెన్యూ శాఖ మంత్రి గారికి విన్నవించుకున్నారు.కానీ ఫలితం లేదు .గత వైసిపి ప్రభుత్వం భూ బకాసులు దాదాపు 500 నుంచి వెయ్యికరాలు అన్ని ప్రాంతం భూ అక్రమార్కులు చేత ఉండిపోయినది.రెవెన్యూ శాఖ మంత్రి గారికి మరియు కలెక్టర్, ఆర్డిఓ,ఎమ్మార్వో దగ్గరికి ఎన్నిసార్లు వెళ్ళి విన్నవించుకున్నస్పందన లేకపోవడంతో అసైన్డ్ కమిటీలు నిరుపేదలకు కేటాయించిన ప్రజలు ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర నిరసన వ్యక్తం చేయడం జరిగింది. విఆర్ఓ,ఎమ్మార్వో,ఆర్డీవో వారు త్వరగా నిరుపేదలకు భూ కేటాయింపు చేయవలసిందిగా కోరడం జరిగింది .ఈ కార్యక్రమంలో అసైన్డ్ కమిటీ భూ నిరుపేద ప్రజలు మరియు ఎన్డీఏ కూటమి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకుని పని చేయాలన్నారు




రాయల్ జర్నలిజం ( బాపట్ల ) నవంబర్ 25 : రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా అధికారులతో స్థానిక కలెక్టరేట్ లో భారత రాజ్యాంగం పీఠికను ఆయన ప్రతిజ్ఞ చేయించారు. ఈనెల 26వ తేదీన రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా బాపట్ల పట్టణంలో ప్రదర్శన ఉంటుందన్నారు. తదుపరి వేడుకలు జరుగుతాయని, జిల్లా అధికారులంతా తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో సమానత్వం తీసుకురావడానికి రాజ్యాంగం అమల్లోకి వచ్చిందన్నారు. స్వాతంత్రం రాగానే రెండేళ్లకు పైగా కష్టపడి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారన్నారు. 1949 నవంబర్ 26వ తేదీన రాజ్యాంగాన్ని ఆమోదించడంతో రాజ్యాంగ అమల్లోకి వచ్చిందన్నారు. నాటి నుంచి వేడుకలు జరుపుకోవడం శుభ పరిణామన్నారు. జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ, సౌభాగ్యత్వాన్ని పెంపొందించడమే లక్ష్యంతో ప్రతి ఏటా రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్ తెలిపారు. ప్రజలలో జాతీయ భావం పెరగాలన్నారు. ప్రపంచ దేశాలలో భారతదేశ రాజ్యాంగ ప్రత్యేకతను సంతరించుకుందన్నారు. ప్రజల హక్కుల పరిరక్షించడం, శుభిక్షంగా జీవించే అవకాశా లను మన రాజ్యాంగం కల్పిస్తుందన్నారు. భారత రాజ్యాంగం గొప్పతనాన్ని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, ఆర్డిఓ పి గ్లోరియా, తదితరులు పాల్గొన్నారు.

# అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను పేదలకు అందజేయాలి




రాయల్ జర్నలిజం ( బాపట్ల ) నవంబర్ 25 : తూర్పు బాపట్ల, పడమర బాపట్ల పరిధిలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములలో అవి ప్రభుత్వ భూములని ధ్రువీకరిస్తూ బాపట్ల తాహసిల్దార్ కార్యాలయం వారు బోర్డులను ఏర్పాటు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మేకల ప్రసాద్ అన్నారు. మండలం వెదుళ్ళపల్లి పంచాయతీ పరిధిలోని కొల్లా వెంకయ్య కాలనీ వాసులకు పట్టాలిచ్చి పక్క గ్రహాలు నిర్మించాలని సోమవారం బాపట్ల జిల్లా కలెక్టర్ కి అఖిల భారత రైతు -కూలీ సంఘం బాపట్ల మండల కార్యవర్గం ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నిరుపేద యానాదులకు అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను తక్షణమే ఇళ్ల స్థలాలు గా పంపిణీ చేయాలని, యానాదుల జీవనోపాధికి గొర్రెలు, మేకలు , పాడి గేదెలు పంపిణీ చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మేకల ప్రసాద్ కలెక్టర్ ని కోరారు. అదే విధంగా ఈ భూములను భూమిలేని దళితులు నిరుపేదయానాధులు ఇతర పేదలకు నివేశన స్థలాలుగా, సాగుభూములుగా పంపిణీ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కోనేటి సీత, వెంకయమ్మ,శీను తదితరులు పాల్గొన్నారు.

ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# మణిపూర్‌లో మరో దారుణం.. మహిళల పోస్ట్ మార్టం రిపోర్ట్‌లో షాకింగ్ విషయాలు




న్యూఢిల్లీ : మణిపూర్‌లో మరో దారుణం చోటు చేసుకుంది. ఇటీవల పలువురు మహిళలు, చిన్నారులను కిడ్నాప్ చేసి.. ఆ తర్వాత హత్య చేసిన ఘటన.. మరోసారి మణిపూర్‌లో పరిస్థితులు తీవ్ర ఉద్రిక్తంగా మారడానికి కారణం అయ్యాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా ఆ మహిళలు, చిన్నారుల మృతదేహాలకు పోస్ట్ మార్టం నిర్వహించగా.. అందులో డాక్టర్లు సంచలన విషయాలు వెల్లడించారు. నదిలో కొట్టుకొచ్చిన ఈ మృతదేహాలకు పోస్ట్ మార్టం చేసిన డాక్టర్లే షాక్ అయ్యారు.ఏడాదిన్నరకు పైగా మణిపూర్‌లో మైతీ, కుకీ తెగల మధ్య చోటు చేసుకుంటున్న తీవ్ర హింసాత్మక ఘటనల్లో ఇటీవల జరిగిన మహిళలు, చిన్నారుల.. కిడ్నాప్, హత్యలు మరోసారి తీవ్ర సంచలనం రేపుతున్నాయి. గతేడాది ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి సామూహిక అత్యాచారం చేసిన ఘటన దేశవ్యాప్తంగా పెను దుమారం రేపగా.. తాజాగా కొందరు మహిళలు, చిన్నారులను కిడ్నాప్ చేసి.. అతి కిరాతకంగా చంపి.. నదిలో పడేసిన ఘటన మరింత తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీస్తోంది. అంతేకాకుండా ఈ మృతదేహాలకు పోస్ట్ మార్టం నిర్వహించగా.. ఆ నివేదికలో వెల్లడైన విషయాలు చూసి అంతా షాక్ అవుతున్నారు. అత్యంత దారుణంగా మహిళలు, చిన్నారులను చంపేశారని పోస్ట్ మార్టం నివేదికలో తేలింది.మణిపూర్‌లోని జిరిబామ్ జిల్లాకు చెందిన ముగ్గురు మహిళలు, ముగ్గురు చిన్నారులు.. ఇటీవల కిడ్నాప్‌కు గురయ్యారు. ఆ తర్వాత కొన్ని రోజులకు వారి మృతదేహాలు.. నదిలో కొట్టుకువచ్చాయి. ఆ మృతదేహాలను ఆస్పత్రికి తరలించి పోస్ట్ మార్టం చేయగా.. సంచలన విషయాలు బయటికి వచ్చాయి. వారిని అత్యంత దారుణంగా హత్య చేసినట్లు తేలింది. 3 ఏళ్ల బాలుడు సహా మహిళల మృతదేహాలపై కాల్పులు, గాయాలు ఉన్నట్లు వెల్లడైంది. వారిలో 3 ఏళ్ల బాలుడికి అసలు కన్నే కనిపించలేదు. అంతేకాకుండా అతడి పుర్రెలో బుల్లెట్ గాయాలు ఉన్నాయని.. అతడి ఛాతిపై దెబ్బలు, కత్తిపోట్లు, నుదిటిపైనా గాయాలు ఉన్నట్లు పోస్ట్ మార్టం రిపోర్ట్‌లో తేలింది. ఇక ఆ బాలుడి మృతదేహం పూర్తిగా కుళ్లిపోయి ఉన్నట్లు గుర్తించారు.ఇక ఆ 3 ఏళ్ల బాలుడి తల్లి మృతదేహంపై 3 బుల్లెట్ గాయాలు ఉన్నట్లు తేలింది. ఆ బాలుడి నానమ్మ(60) మృతదేహంపై మొత్తం 5 బుల్లెట్ గాయాలు ఉన్నాయని.. తలలో ఒకటి.. ఛాతిలో 2.. కడుపులో ఒకటి.. భుజంలో బుల్లెట్ గాయాలు అయినట్లు గుర్తించారు. ఈ ఇద్దరు మహిళల శరీరాలపై చాలా చోట్ల తీవ్ర గాయాలు ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు. ఇక మరో మహిళ, ఇద్దరు చిన్నారుల పోస్టుమార్టం రిపోర్ట్‌లు బయటికి రావాల్సి ఉంది.ఇక మైతీ వర్గానికి చెందిన 9 మంది మృతుల్లో ఆరుగురు ఈనెల 11వ తేదీన కిడ్నాప్ అయ్యారు. వీరిలో ముగ్గురు మహిళలు, ముగ్గురు చిన్నారుల ఉన్నారు. వారి మృతదేహాలు నదిలో కొట్టుకురావడం పెను సంచలనంగా మారింది. వారి మృతదేహాలను అస్సాంలోని సిల్చర్ మెడికల్ కాలేజీకి తరలించి పోస్టుమార్టం చేశారు. అయితే ఆ మృతదేహాలను అధికారులు తీసుకెళ్తుండగా.. బాధిత కుటుంబ సభ్యులు అడ్డుకున్నారు. వారికి న్యాయం జరిగే వరకు అక్కడి నుంచి కదలనీయమని తేల్చి చెప్పారు. చివరికి అధికారులు వారిని వారిని ఒప్పించి మణిపూర్‌లోని జిరిబామ్‌కు మృతదేహాలను తరలించారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య మృతదేహాలకు అంత్యక్రియలు పూర్తి చేశారు.

## ఆ రూట్‌లోని వందేభారత్ రైల్లో సీట్లన్నీ ఖాళీనే.. ఇలాగైతే కష్టమే, ఎందుకిలా!

అమరావతి : ఏపీ మీదుగా పలు వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి.. వీటిలో విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్, భువనేశ్వర్, దుర్గ్ ముఖ్యమైనవి. అయితే విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్, భువనేశ్వర్‌కు నడుస్తున్న వందేభారత్ రైళ్లకు ప్రయాణికుల నుంచి ఆదరణ లభిస్తోంది. కానీ విశాఖపట్నం-దుర్గ్ మధ్య నడిచే రైలుకు మాత్ర కష్టాలు తప్పడం లేదు. ఈ రైలుకు మొత్తం 14 బోగీలు ఉంటే.. 10 బోగీలు ఖాళీగా ఉంటున్నాయట.దేశవ్యాప్తంగా వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి.. ఈ రైళ్లకు ప్రజల నుంచి మంచి ఆదరణ వచ్చింది. అయితే విశాఖపట్నం- దుర్గ్ మధ్య ప్రవేశపెట్టిన వందేభారత్ రైలుకు ప్రయాణికుల నుంచి ఆదరణ కొరవడింది. విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్, భువనేశ్వర్‌కు వెళ్తున్న వందేభారత్ రైళ్లకు ప్రయాణికుల నుంచి మంచి డిమాండ్ ఉంది. కానీ విశాఖ- దుర్గ్ రైలులో సీట్లన్నీ ఖాళీగానే ఉంటున్నాయని చెబుతున్నారు.. మొత్తం 14 బోగీలు ఉన్న ఈ రైలులో నిత్యం దాదాపు 10 బోగీలు ఖాళీగానే ఉంటున్నాయట. ఇప్పటికైనా అధికారులు స్పందించి.. బోగీలను తగ్గిస్తే బావుంటుందని, అది కూడా సగానికి తగ్గించాలనే డిమాండ్ వినిపిస్తోంది. మరో మార్గంలో రైలు ప్రవేశపెడితే బాగుంటుందని ప్రయాణికులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.దుర్గ్-విశాఖపట్నం వందే భారత్ (20829)రైలు.. వారానికి 6 రోజులు నడుస్తుంది, గురువారం మాత్రం ఉండదు. దుర్గ్ నుంచి 05.45 గంటలకు బయలుదేరి.. అదే రోజు 13.45 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఈ రైలు తిరుగు ప్రయాణంలో విశాఖ-దుర్గ్ (20830) వందే భారత్ విశాఖ నుంచి మధ్యాహ్నం 14.50 గంటలకు బయలుదేరి.. అదే రోజు రాత్రి 22.50 గంటలకు దుర్గ్ చేరుకుంటుంది. ఈ వందేభారత్ విశాఖపట్నం నుంచి ప్రయాణించే నాలుగోది. రాయ్‌పుర్-విజయనగరం మార్గంలో ఇది మొదటిది కావడం విశేషం.విశాఖ-దుర్గ్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ఛార్జీల విషయానికి వస్తే.. విశాఖపట్నం-విజయన గరం మధ్య దూరం 60కి.మీ కాగా.. చైర్‌కార్ ఛార్జీ రూ.435, ఎగ్జిక్యూటివ్ చైర్‌కార్‌లో రూ.820గా ఉంది. విశాఖపట్నం నుంచి పార్వతీపురంనకు చైర్‌కార్ టికెట్ ఛార్జీ రూ.565, ఎగ్జిక్యూటివ్ కారు ఛార్జీ రూ.1075. విశాఖపట్నం నుంచి రాయగడకు చైర్‌కార్ రూ.640 కాగా.. ఎగ్జిక్యూటివ్ ఛార్జీ రూ.1230. విశాఖపట్నం నుంచి రాయ్‌పూర్‌కు చైర్‌కార్ రూ.1435 కాగా ఎగ్జిక్యూటివ్ రూ.2645. విశాఖపట్నం నుంచి దుర్గ్‌కు చైర్‌కార్ రూ.1495 అయితే.. ఎగ్జిక్యూటివ్ రూ.2760గా నిర్ణయించారు. ఈ ఛార్జీలు కూడా కాస్త భారంగా ఉన్నాయని కొందరు ప్రయాణికులు అంటున్నారు. విశాఖప ట్నం-దుర్గ్ వందేభారత్ రైలుకు పెద్దగా ఆదరణలేకపోవడం రైల్వేశాఖకు కూడా కాస్త తలనొప్పిగా మారిందనే చెప్పాలి.

# ఒకటి.. రెండు కాదు.. ఒకేసారి వికసించిన 26 బ్రహ్మ కమలాలు.!

హైదరాబాద్ : బ్రహ్మ కమలాలు వికశించినప్పుడు వచ్చే పరిమళం చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. మతపరమైన ప్రాముఖ్యం, పౌరాణిక నేపథ్యం ఉన్న ఈ బ్రహ్మ కమలం ఒకేసారి పదుల సంఖ్యలో వికశించి చూపరులను ఆకట్టుకున్నాయి. హైదరాబాద్ మహానగరంలోని సైదాబాద్ కాలనీకి చెందిన అలిగ విద్యానంద్-చందన దంపతుల ఇంట్లో బ్రహ్మకమలం పుష్పం వికసించింది. ఒకేసారి ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 26 పుష్పాలు విరబూసాయి. గతంలో ఇదే మొక్కకు 31 పుష్పాలు వికశించాయి. అయితే రాత్రి సమయంలో పూసే ఈ పువ్వులు సూర్యోదయానికి ముందే వాడిపోతాయి. బ్రహ్మ కమలం వికసించే ప్రదేశం పవిత్రమైనదిగా భావిస్తారు. అందుకనే చాలామంది ఇళ్లలో బ్రహ్మ కమలం మొక్కను పెంచుతారు. ఈ మొక్క ఉన్న ఇంట్లో లక్ష్మీదేవి నివాసం ఉండటంతో పాటు ఆనందం, శాంతి, శ్రేయస్సు లభిస్తాయని నమ్ముతారు. అంతేకాదు బ్రహ్మ కమలం వికసించిన ఇంట్లో అప్పటి వరకూ ఉన్న సమస్యలు తొలగిపోతాయని విశ్వాసం.

# ఏపీలో వాళ్లకు పింఛన్ డబ్బులు అకౌంట్‌లలో జమ చేస్తారు.. కీలక ప్రకటన, కారణం ఇదే

అమరావతి : ఏపీ ప్రభుత్వం పింఛన్లకు సంబంధించి కొన్ని మార్పులు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగ పింఛను అందుకుంటున్న వారిలో విద్యార్థులు ఉన్నారు.. వీరు ఊరికి దూరంగా ఇతర ప్రాంతాల్లో ఉండి చదువుకుంటున్నారు. వీరు ప్రతినెలా పింఛను తీసుకునేందుకు పాఠశాల, కళాశాల, విశ్వవిద్యాలయాలకు సెలవుపెట్టి వ్యయప్రయాసలతో ఊరికి రావాల్సి వస్తోంది. దీంతో ప్రభుత్వం వీరి సమస్యలను దృష్టిలో పెట్టుకుని వారి బ్యాంకు అకౌంట్‌కే పింఛను డబ్బులు జమ చేసేందుకు నిర్ణయించింది.. ఈ మేరకు దరఖాస్తుల్ని స్వీకరిస్తోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పింఛన్ల పంపిణీకి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంది. వరుసగా రెండు నెలలు పింఛన్ తీసుకోకపోయినా.. మూడో నెలలో కలిపి తీసుకునే వెసులుబాటు కల్పించారు. డిసెంబర్ నుంచి ఈ విధానం అమల్లోకి రాబోతోంది.. దీనితో పాటుగా దివ్యాంగ విద్యార్థులకు ప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. ఇతర ప్రాంతాల్లో ఉండి చదువుకుంటున్న దివ్యాంగ విద్యార్థులు పింఛన్ డబ్బుల్ని అకౌంట్‌లలో జమ చేయాలని నిర్ణయించింది. దివ్యాంగ విద్యార్థులు ప్రతి నెలా పింఛను డబ్బులు తీసుకునేందుకు దూరం నుంచి రావాల్సి వచ్చేది.. అలాగే సెలవు పెట్టి మరి సొంతూరికి వెళ్లాలి.ఇకపై ఆ అవసరం లేదంటోంది ప్రభుత్వం.. ఇంటికి దూరంగా గురుకులాలు, హాస్టల్స్‌లో ఉండి చదువుకునే దివ్యాంగ



విద్యార్థులకు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్(డీబీటీ) విధానంలో నేరుగా వారి బ్యాంకు అకౌంట్‌లకే ప్రభుత్వం పింఛను డబ్బులు జమ చేయనున్నట్లు తెలిపింది. ఈ మేరకు ప్రభుత్వం ఆ ప్రక్రియను ప్రారంభించింది. దివ్యాంగ విద్యార్థులు డీబీటీ ద్వారా పింఛను డబ్బులు పొందేందుకు.. తమ పరిధిలోని గ్రామ, వార్డు సచివాలయాలకు వెళ్లి దరఖాస్తు అందించాలి.. అలాగే పింఛన్ డబ్బుల్ని అకౌంట్‌లో జమ చేసేందుకు సమ్మతి తెలియజేయాలి.దివ్యాంగ విద్యార్థులు డీబీటీ ద్వారా పింఛను డబ్బులు అందుకునే నవంబర్ నెల నుంచే వెసులుబాటు కల్పించారు. కానీ చాలా మంది విద్యార్థులకు దీనిపై అవగాహన లేక సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోలేదు. అర్హత ఉన్నవాళ్లు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం కోరుతోంది. దివ్యాంగ విద్యార్థులు తమ పరిధిలో గ్రామ, వార్డు సచివాలయానికి వెళ్లి అక్కడి వెల్ఫేర్ అసిస్టెంట్‌కు స్టడీ సర్టిఫికెట్, బ్యాంకు అకౌంట్, పింఛన్ ఐడీ, ఆధార్ కార్డు జిరాక్సు కాపీ అందించాలని సూచిస్తున్నారు. అనంతరం ఆ దరఖాస్తును ఎంపీడీవో కార్యాలయం నుంచి జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులకు పంపిస్తారు. అక్కడ వారి లాగిన్ నుంచి డీబీటీ ప్రక్రియ పూర్తి చేస్తారని అధికారులు తెలిపారు. ఆ తర్వాత ప్రతినెలా లబ్ధిదారుడి బ్యాంకు అకౌంట్‌కే నేరుగా పింఛను జమ అవుతుంది. దివ్యాంగ విద్యార్థులు ఈ విషయాన్ని గమనించి దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.మరోవైపు ఎన్టీఆర్ భరోసా పింఛను తీసుకునేవారు మరణిస్తే.. భార్యకు వెంటనే వితంతు పింఛను మంజూరు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉదాహరణకు పింఛనుదారుడు నవంబరు 1 తర్వాత మరణిస్తే మరణ ధ్రువీకరణ పత్రాన్ని పింఛనుదారుడి భార్య నవంబరు 15 లోపు గ్రామ, వార్డు సచివాలయాలు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లకు అందజేయాల్సి ఉంటుంది. ఈ మేరకు దరఖాస్తు ఆమోదం పొందిన తర్వాత 2024, డిసెంబరు 1 నుంచి పింఛన్ మంజూరు చేస్తారు. ఒకవేళ డిసెంబర్ 15 తర్వాత అందజేస్తే.. 2025, జనవరి 1 నుంచి వితంతు పింఛను మంజూరు చేశారు.

# పెరుగుతున్న చలి.. ఈ జాగ్రత్తలు తప్పనిసరి..



అమరావతి :తెలుగు రాష్ట్రాలలో చలితీవ్రత పెరుగుతోంది. ఉదయం 8 గంటలు అయినప్పటికీ కూడా చలితీవ్రత తగ్గడం లేదు. చాలాచోట్ల రాత్రి పూట ఉష్ణోగ్రతలు 13 నుంచి 14 డిగ్రీల స్థాయికి పడిపోయాయి. పగటి పూట ఉష్ణోగ్రతలు కూడా తక్కువగా నమోదవుతున్నాయి. వాతావరణంలో మార్పులు వస్తున్న నేపథ్యంలో వైద్యులు పలు కీలక సూచనలు చేస్తున్నారు. చలితీవ్రత, పొగమంచుల నేపథ్యంలో చిన్నారులు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్తున్నారు. వ్యక్తిగత శుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని చెప్తున్నారు.తెలుగు రాష్ట్రాలలో చలి పులి నెమ్మదిగా పంజా విసురుతోంది. రాత్రి పూట ఉష్ణోగ్రతలు రోజు రోజుకూ పడిపోతున్నాయి. దీంతో కొన్నిచోట్ల రాత్రి వేళ ఉష్ణోగ్రతలు 13 నుంచి 14 డిగ్రీల వరకూ నమోదవుతున్నాయి. పగటి పూట కూడా అత్యల్పంగా 20 నుంచి 23 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వచ్చే రోజుల్లో చలిగాలుల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉంది. వాతావరణంలో మార్పుల నేపథ్యంలో వైరల్ వ్యాధులు మరింత పెరిగే ప్రమాదం ఉందని వైద్యులు చెప్తున్నారు. అలాగే జలుబు, జ్వరం, దగ్గు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆస్తమా, సీవోపీడీ వంటి సమస్యలతో బాధపడేవారు మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు.చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో వృద్ధులు, చిన్నారులు, బాలింతలు, గర్భిణులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. మూడు పూటలా వేడి ఆహారమే తీసుకోవాలని సూచిస్తున్నారు. చలికాలంలో ఆహారం, నీటితో అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని.. అందుకే కాచి చల్లార్చిన గోరు వెచ్చని నీటిని తాగాలని సూచిస్తున్నారు. ఉదయం పూట వాకింగ్ వెళ్లే అలవాటు ఉన్నవారు కూడా.. ఎండ వచ్చాక వాకింగ్ వెళ్లడం ఉత్తమమని చెప్తున్నారు. పొగమంచు కారణంగా శ్వాసకోశ సమస్యలు వచ్చే అవకాశం ఉందని.. అందుకే కాస్త ఎండ వచ్చాక వాకింగ్ చేయడం మంచిదని చెప్తున్నారు. అలా వీలుకాకపోతే సాయంత్రం పూట వ్యాయామం చేయాలని సూచిస్తున్నారు.ఇక ఉదయమే చలికి ప్రయాణాలు చేసేవారు, బయటకు వచ్చేవారు కూడా ఉన్ని దుస్తులు ధరించాలని.. వీలైతే చేతులకు గ్లౌజులు, ముక్కు, చెవులు మూసే విధంగా మంకీ క్యాపులు ధరించాలని వైద్యులు సూచిస్తున్నారు. ఇంట్లో ఏడాదిలోపు చిన్నారులు ఉంటే వ్యక్తిగత శుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని.. చేతులను శుభ్రపరుచుకున్న తర్వాతే పసిపిల్లలను తాకాలని చెప్తున్నారు. అలాగే వీలైనంత వరకూ బయట తిప్పకపోవటమే మంచిదని చెప్తున్నారు. భోజనం చేసేముందు చేతులు శుభ్రపరుచుకోవడం.. బాత్రూమ్ ఉపయోగించిన తర్వాత సబ్బుతో కాళ్లూ, చేతులు శుభ్రపరుచుకోవాలని చెప్తున్నారు. వ్యాధినిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు సమతుల ఆహారాన్ని తీసుకోవాలని సూచిస్తున్నారు.

# ఆ కథనం నన్ను కదిలించింది.. వైఎస్ జగన్ ఎమోషనల్

అమరావతి : ఏపీలో తల్లికి వందనం పథకం వెంటనే అమలు చేయాలని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యాదీవెన, వసతిదీవెన నిధులను విడుదల చేయడం లేదని.. వీటిని బకాయిలు పెట్టడంతో విద్యార్థులకు ఇబ్బందులు వస్తున్నాయని వైఎస్ జగన్ విమర్శించారు. ఫీజులు కట్టకపోవటంతో విద్యార్థులు చదువు మానేసి పనులకు వెళ్లాల్సి వస్తోందని ఆరోపించారు. తల్లికి వందనం పథకంతో పాటుగా.. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలంటూ వైఎస్ జగన్ డిమాండ్ చేశారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోందని మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను సకాలంలో చెల్లించకపోవటంతో విద్యార్థులు చదువు మానేయాల్సిన పరిస్థితి వస్తోందంటూ మండిపడ్డారు. విద్యార్థులపై సీఎం చంద్రబాబు నాయుడు కక్షగట్టినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే అన్ని రంగాల్లోనూ ఏపీ తిరోగమనంలో వెళ్తోందంటూ వైఎస్ జగన్ ఎద్దేవా చేశారు. ప్రభుత్వం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు రాకపోవటంతో ప్రకాశం జిల్లాలో ఓ విద్యార్థి పనులకు వెళ్తున్నారంటూ వచ్చిన కథనం తనకు ఆవేదన కలిగించిందంటూ వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.“ చంద్రబాబు రాగానే అన్ని రంగాల్లోనూ తిరోగమనమే కనిపిస్తోంది. ముఖ్యంగా విద్యారంగాన్ని దారుణంగా



దెబ్బతీశారు. అమ్మ ఒడిని, ఇంగ్లీష్ మీడియంను, 3వ తరగతి నుంచి టోఫెల్, 3వ తరగతి నుంచే సబ్జెక్టు టీచర్లు, సీబీఎస్ఈ, సీబీఎస్ఈ నుంచి ఐబీ దాకా ప్రయాణం, 8వ తరగతి పిల్లలకు ట్యాబులు, బైజూస్ కంటెంట్, నాడు-నేడు ఇలా అన్నింటినీ రద్దుచేసి 1-12వ తరగతి విద్యార్థులను, వారి తల్లులను దెబ్బతీశారు. వసతి దీవెన, విద్యా దీవెన నిలిపేసి, డిగ్రీ, ఇంజినీరింగ్, డాక్టర్ చదువులు చదువుతున్నవారినీ తీవ్రంగా ఇబ్బందిపెడుతున్నారు. వైసీపీ హయాంలో ప్రతి త్రైమాసికం పూర్తికాగానే తల్లుల ఖాతాలో డబ్బులు జమచేసే వాళ్లం. ఇలా గత విద్యాసంవత్సరం డిసెంబర్ త్రైమాసికం వరకూ రూ. 12,609 కోట్లు ఒక్క విద్యాదీవెనకే ఖర్చు చేశాం. తలరాతలను మార్చేది చదువులు మాత్రమేనని గట్టిగా నమ్ముతూ వైసీపీ హయాంలో మొత్తం ఈ రెండు పథకాలకే రూ.18వేల కోట్లు వరకూ ఖర్చు చేశాం.” అని వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.అయితే ఎన్నికల కోడ్ అమల్లోకి రావటంతో 2024 జనవరి - మార్చి త్రైమాసికానికి వసతిదీవెన, విద్యాదీవెన నిధులు ఇవ్వలేకపోయామన్న జగన్.. ఏప్రిల్ నెలలో వెరిఫికేషన్ చేసి మేలో ఇవ్వాల్సిన ఫీజు డబ్బులు ఇవ్వనీయకుండా టీడీపీ కూటమి పార్టీలు ఈసీకి ఫిర్యాదు చేశారని ఆరోపించారు. ఎన్నికలు పూర్తై అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా కూటమి నేతలు ఈ డబ్బులు ఇవ్వడం లేదన్న వైఎస్ జగన్.. సుమారు రూ.2,800 కోట్లకుపైగా ఫీజులు రీయింబర్స్ చేయాల్సి ఉందన్నారు. మరో రూ.1,100 కోట్లు లాడ్జింగ్, బోర్డింగ్ ఖర్చుల కింద వసతి దీవెన బకాయిలు కూడా ఉన్నాయని.. డిసెంబర్ నాటికి రూ.3,900 కోట్లకు చేరుకుంటాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీరు చూస్తే మాటలు కోటలు దాటుతున్నాయి కానీ.. కాళ్లేమో గడప కూడా దాటడం లేదంటూ విమర్శించారు.ఫీజులు కట్టక చదువులు పూర్తైన విద్యార్థులకు కాలేజీలలో సర్టిఫికేట్లు కూడా ఇవ్వడం లేదని.. 11 లక్షల మంది విద్యార్థులు ఇలా ఇబ్బందులు పడుతున్నారని వైఎస్ జగన్ ప్రస్తావించారు. చదువుకు నిలయమైన ఏపీలో దౌర్భాగ్యమైన పరిస్థితులు నెలకొన్నాయని.. టీడీపీ కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత స్కాంలు తప్ప పిల్లల చదువుల మీద శ్రద్ధ లేకుండా పోయిందంటూ ఆరోపించారు. వెంటనే తల్లికి వందనం, ఫీజు రీయింబర్స్‌మెంట్ సహా వసతి దీవెన డబ్బులు విడుదలచేయాలని వైఎస్ జగన్ డిమాండ్ చేశారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# తిరుమల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్.. విజన్ డాక్యుమెంటుతో మరింత ఆధ్యాత్మిక శోభ



అమరావతి :తిరుమల ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హిందూ ధార్మిక క్షేత్రం. ఇప్పుడు పక్కా ప్రణాళికతో విజన్ డాక్యుమెంట్ సిద్ధం కాబోతోంది. ఆధ్యాత్మికత మరింత ఉట్టిపడే అజెండాతో మాస్టర్ ప్లాన్ అమలు కానుంది. 2019లో తిరుమల అభివృద్ధి కోసం మాస్టర్ ప్లాన్ రూపొందించినా అది జరగకపోగా తిరుమల అభివృద్ధికి ఇప్పుడు మాస్టర్ ప్లాన్ ను అమలు అవసరం ఉందని చెబుతోంది కూటమి ప్రభుత్వం. 2019లో రూపొందించిన మాస్టర్ ప్లాన్ గురించి ఎవరికి తెలియని పరిస్థితి ఉందని చెబుతున్న టీటీడీ ప్లాన్ ప్రకారం తిరుమల అభివృద్ధి జరగలేదని చెబుతోంది. దీంతో చారిత్రాత్మక నేపథ్యం, ఆధ్యాత్మిక వైభవం ఉట్టిపడేలా నిర్మాణాలు జరగడం లేదంటున్న టీటీడీ.. ఇక నుంచి తిరుమలలో కట్టిన నిర్మాణాలకు సొంత పేర్లు ఉండకూడదని తీర్మానించింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలన్న ఉద్దేశంతోనే మాస్టర్ ప్లాన్ రూపొందిస్తామంటోంది టీటీడీ. తిరుమలలో మల్టిలెవల్, స్మార్ట్ పార్కింగ్, ఫుట్ పాత్ లు నిర్మాణం చేయనుంది. బాలాజీ బస్టాండ్ ను మరో చోటకు తరలించనుంది.ఇక తిరుమలను ప్రణాళికాబద్ధమైన మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం అంటున్న టీటీడీ యంత్రాంగం ఈ మేరకు చర్యలు చేపట్టింది. 2019లో ఐఐటి నిపుణులు తిరుమలకు రూపొందించిన మాస్టర్ ప్లాన్ ఇప్పటి వరకు అమలు కాకపోగా కూటమి ప్రభుత్వం విజన్ డాక్యుమెంటు తో తిరుమల అభివృద్ధికి శ్రీకారం చుట్టింది. ఈ మేరకు ఇప్పటికే విజన్ డాక్యుమెంట్ రూపొందించిన ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన మాస్టర్ ప్లాన్ లోని ముఖ్య అంశాలను ఆచరణలో పెట్టబోతోంది. హిందూ ధార్మిక కేంద్రమైన తిరుమలను ప్రణాళికాబద్దమైన డిజైన్లతో రూపొందించనున్నట్లు ప్రకటించింది. టీటీడీలో అర్బన్ డెవలప్‌మెంట్ అండ్ టౌన్ ప్లానింగ్ వింగ్‌ను ఏర్పాటు చేయాలని భావిస్తోంది.తిరుమలలో పాదచారులకు అనుకూలంగా ఫుట్‌పాత్ లు, ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు అవసరమైన నిర్మాణాలు, స్మార్ట్ పార్కింగ్ సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలని గుర్తించింది. పాత కాటేజీలను తొలగించి మరో 25 ఏళ్ల భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని విజన్ డాక్యుమెంట్ రూపొందించిన టీటీడీ ఈ మేరకు మౌళిక సదుపాయాలను రూపొందించే ఆలోచన చేస్తోంది. టౌన్ ప్లానింగ్ లో నిపుణులైన రిటైర్డ్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ లను సలహాదారుగా నియమించుకుని తిరుమలలో మరింతగా ఆధ్యాత్మికత ఉండేలా అభివృద్ధి చేయబోతోంది. దాతలు నిర్మించే కాటేజీలకు సొంత పేర్లు కాకుండా టీటీడీ సూచించే పేర్లలో కాటేజీలకు పెట్టేలా దాతలు సహకరించాలని టీటీడీ బోర్డు కోరుతోంది. మరోవైపు తిరుమలలో పేరుకుపోయిన వ్యర్థాలను రెండు, మూడు నెలల్లో తొలగిస్తామని చెబుతోన్న టీటీడీ తిరుమలకు మరింత ఆధ్యాత్మిక శోభ తీసుకొచ్చే ప్రయత్నం చేస్తోంది. అంతిమ లక్ష్యంగా టీటీడీ భావిస్తోంది.

# చావు ఇతడిని పిలుచుకుని వెళ్లినట్లు ఉంది.. ప్రమాద స్థలికి వెళ్తే..



అమరావతి : అది గుంటూరు జిల్లా పెదకాకాని మండలం వెంకట క్రిష్ణాపురం ఉదయం పదకొండు గంటల సమయంలో ఒక్కసారిగా అమ్మిశెట్టి శ్రీనివాసరావు ఇంట్లో అగ్ని కీలలు ఎగిసిపడ్డాయి. మంటలు పెద్ద ఎత్తున వ్యాపించి రెండు గదుల పూరిల్లు పూర్తిగా అగ్నికి ఆహుతి అయింది. ఇంట్లోని మూడు గ్యాస్ సిలెండర్లు పేలిపోయాయి. అయితే ఈ ప్రమాదం నుండి అమ్మిశెట్టి శ్రీనివాసరావు అతని భార్య, శ్రీనివాసరావు కుమార్తె సుజాత కుటుంబం క్షేమంగా బయటపడ్డారు. కార్తీక మాసం కావడంతో ఇంట్లో దీపారాధన చేసిన కుటుంబ సభ్యులు అనంతరం అందరూ సమీపంలోని పుట్ట వద్దకు వెళ్లారు. ఈ లోపే ఇంట్లో అగ్ని ప్రమాదం జరిగింది. దీంతో వీరంతా ప్రమాదం నుండి బయటపడ్డారు. అయితే ప్రమాద సమయంలో పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. దీంతో ప్రమాదాన్ని చూసేందుకు సమీపంలో ఉన్న అమ్మిశెట్టి తులసీ నాథ్, పరమేష్, వీరాంజినేయులు, మల్లిఖార్జునరావులు ఘటన స్థలానికి వచ్చారు. అప్పటికే ఇంటిలోని రెండు సిలెండర్లు పేలిపోయాయి. అయితే వీరంతా అక్కడున్న సమయంలోనే మూడో సిలిండర్ పేలి ఆ ముక్కలు ఈ నలుగురిపై పడ్డాయి. దీంతో వెంటనే స్థానికులు వీరిని వివిధ ఆసుపత్రులకు తరలించారు. ఈ విష యం తెలుసుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి వచ్చి మంటలు ఆర్పేశారు. ఆ తర్వాత ఇంటి యజమా నులు అక్కడికి వచ్చారు. అయితే సిలిండర్ పేలి ఆ ఇనుప ముక్కలు తలపై పడటంతో తులసీ నాథ్‌కు తీవ్ర గాయాలయ్యా యి. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అతడు కన్నుమూశాడు.ఆదివారం ఉదయం పొలానికి వెళ్లి పురుగుమందు కొట్టి ఇంటికి వచ్చిన తులసీ నాథ్‌కు అగ్ని ప్రమాదం సంగతి తెలిసింది. ప్రమాదానికి కూత వేటు దూరంలోనే తులసీ నాథ్ అత్తగారిల్లు ఉంది. అక్కడే భార్య పిల్లలుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న తులసీ నాథ్ హుటాహుటిన అత్తగారింటికి వెళ్లి ఇంట్లోని విద్యుత్ మెయిన్ ఆపివేసి, గ్యాస్ సిలెండర్ రెగ్యులేటర్ కూడా తొలగిం చాడు. ఈ తర్వాత ప్రమాద ఘటనా స్థలానికి వెళ్లేందుకు సిద్దమ య్యాడు. అయితే భార్య అక్కడికి వెళ్లవద్దని వారించింది. అయితే దూరంగానే ఉండి చూసి వస్తానని వెళ్లిన తులసీ నాథ్ కొద్దిసే పటికే తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలయ్యాడు. దీంతో మృతుడి భార్యాపిల్లలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ప్రమాదం జరిగిన ఇంటిలోని కుటుంబ సభ్యులందరూ క్షేమంగా ఉండగా.. ప్రమాదం చూడటానికి వెళ్లిన వ్యక్తి చనిపోవడం విధి రాత కాకపోతే మరేంటని స్థానికులు సంభాషించుకుంటున్నారు.

# మంచు దుప్పటి కప్పుకున్న కశ్మీర్.. భూతల స్వర్గాన్ని తలపిస్తున్న లోయలు..



అమరావతి :భూతల స్వర్గం కశ్మీర్‌ను మంచు దుప్పటి కప్పేసింది. కనుచూపుమేర ఎటు చూసినా.. హిమపాతమే కనిపిస్తోంది. కశ్మీర్ పరిసరాలన్నీ శ్వేతవర్ణంతో మెరిసిపోతూ పర్యాటకులను మురిపిస్తు న్నాయి. రాబోయే మూడు రోజుల పాటు మైదాన ప్రాంతాల్లో మంచుకురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ తెలిపింది.కశ్మీర్‌లోని బందిపొరా, ద్రాస్, కార్గిల్, సోనామార్గ్, జోజిలా పాస్ ఏరియాల్లో.. ఎడతెరిపిలేకుండా మంచు కురుస్తోంది. దాంతో ప్రకృతి సరికొత్త అందాలతో కనువిందు చేస్తోంది. శ్రీనగర్ లాంటి చోట్ల ఉష్ణోగ్రతలు మైనస్‌లోకి చేరాయి. పర్యాటకుల స్వర్గధామంగా చెప్పే గుల్మార్గ్ అందాల్ని వర్ణించాలంటే మాటలు చాలవు. గట్టకట్టించే చలిలో మంచుతో ఆటలాడుతూ టూరిస్టులు తెగ ఎంజాయ్ చేస్తున్నారు. భూతలస్వర్గం అంటే ఇదేనేమో అంటూ సంబర పడుతున్నారు. మంచుకురిసే వేళలో కశ్మీర్ అందాలు రెట్టింపయ్యాయి. గుల్మార్గ్, పహల్గా వంటి ప్రాంతాల్లోని కొండలు, లోయలు.. మంచు అందాలను సంతరించుకు న్నాయి. మైనస్ ఉష్ణోగ్రతలు కాస్త ఇబ్బంది పెడుతున్నప్పటికీ.. మంచు అందాలు మాత్రం ఆకట్టుకుంటున్నాయి. హిమపాతంతో..అక్కడి కొండలు, లోయలు భూతల స్వర్గాన్ని తలపిస్తున్నాయి. కుప్వారాలోని మచిల్ సెక్టార్‌లో మంచు కురవడంతో ఆ ప్రాంతం మరింత అందంగా కనిపిస్తోంది. భారీగా పేరుకున్న హిమ పాతం పర్యాటకులను అమితంగా ఆకర్షి స్తోంది. గురేజ్, తులై ల్, కంజల్వాన్ సరిహ ద్దు ప్రాంతాలతో సహా బందిపోరా ఎగువ ప్రాంతాలలో కూడా తెల్లటి మంచు దుప ్పటి అందంగా పరు చుకుం ది.మై దాన ప్రాంతాల్లో కురుస్తున్న పొగమంచు ప్రభావం సిమ్లా వరకు వ్యాపిం చింది. రాబో యే మూడు రోజుల పాటు మైదాన ప్రాంతాల్లో మంచుకురిసే అవకా శాలున్నాయని వాతావరణశాఖ తెలిపింది. రహదా రులు, ఇళ్లు, భవనాలు, చెట్లు, వాహ నాలపై పడుతున్న మంచు దృశ్యాలు ఎట్రాక్ట్ చేస్తున్నాయి. మరోవైపు.. రహదారులపై పేరుకుపోతున్న.. మంచును అధికారులు ఎప్పటికప్పుడు తొలగిస్తున్నారు.రాత్రి సమయంలో భారీగా కురుస్తున్న హిమపాతం కారణంగా జమ్మూలోని పూంచ్ , రాజౌరి జంట సరిహద్దు జిల్లాలను దక్షిణ కాశ్మీర్‌లోని షోపియాన్ జిల్లాతో కలిపే మొఘల్ రహదారిని కొంత సమయం మూసివేస్తున్నట్లు అధికారులు తెలిపారు, కిష్త్వార్‌ను అనంతనాగ్ జిల్లాతో కలిపే సింథాన్ టాప్ రహదారిపై కూడా ట్రాఫిక్ నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# అల్పపీడనం, వాయుగుండం అంటే ఏమిటి? తుఫాన్లనీ ఒక్కచోటే ఎందుకు పుడుతున్నాయి?



అమరావతి :తుఫాన్ల గురించి మనకు తెలుసు. వాటి బీభత్సం ఎలా ఉంటుందో కూడా చాలా సందర్భాల్లో చూశాం.. కానీ అవి ఎక్కడ? ఎలా ఏర్పడుతాయి? ఈ విషయం ఎప్పుడైనా గమనించారా? ఆలోచిస్తే ఆశ్చర్యంగా ఉంటుంది. సుదీర్ఘమైన తూర్పు తీరంలో అల్పపీడనాలు మొదలై ఎక్కడో తుఫాన్ల రూపంలో తీరం దాటుతున్నాయి. ఎందుకిలా జరుగుతున్నది? తుఫాన్లనీ ఒక్కచోటే ఎందుకు పుడుతున్నాయి?తుఫాన్లు జనజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తాయి. విపరీతమైన ఆస్తి నష్టం, ప్రాణం నష్టం కలిగిస్తాయి. తుఫాన్ల విధ్వంసం నుంచి కోలకోడానికి కొన్నిసార్లు ఏళ్లు పడుతుంది. అయితే ఈ తుఫాన్లు ఎందుకు ఏర్పడతాయి.. ఎలా ఏర్పడుతాయి? మనం తరుచుగా వినే అల్పపీడనం, వాయుగుండం అంటే ఏంటి లాంటి వివరాలు తెలుసుకుందామా?

**ఎక్కువ గాలులుంటే అధిక పీడనం.. తక్కువ గాలులుంటే అల్పపీడనం**

ఎక్కువగా గాలులు ఉండే ప్రాంతాన్ని అధిక పీడనం అంటారు నిపుణులు. అతి తక్కువ గాలులు ఉంటే దాన్ని అల్పపీడనంగా పరిగణిస్తారు. గాలుల కదలికలో మార్పులు జరగడం వల్లే ఈ రెండు పీడనాలు ఏర్పడతాయి. ఈ గాలిలో కూడా రెండు రకాలు ఉంటాయి. అవి వేడి గాలి, చల్లని గాలి. ఈ గాలులు భూమ్మీద, సముద్రాల మీద వ్యాపించి ఉంటాయి. వేడిగాలి తేలికగా ఉండి పైకి చేరుతుంది. చల్లగాలి నీటి తేమ కారణంగా భూ ఉపరితలంపై ఉంటుంది. సముద్ర ఉపరితలం వేడెక్కడం వల్ల చల్లగాలిలోని తేమ ఆవిరై.. గాలులు వేడెక్కి..తేలికగా మారి పైకి చేరుతాయి. గాల్లో ఉండే నీటి ఆవిరి కూడా పైకి చేరి ఘనీభవించి మంచు స్ఫటికాలుగా మారుతుంది. దీన్నే అల్పపీడనం అంటారు. అంటే గాలులు తక్కువ ఉన్న ప్రదేశమని అర్థం. ఈ క్రమంలో చుట్టూ ఉన్న గాలులు అల్పపీడనం వైపు వీస్తాయి. ఆ వీచే గాలులతో పాటు మేఘాలు కూడా పయనించి చల్లబడి వర్షాలు కురుస్తాయి.

**అల్పపీడనం తీవ్రమైతే వాయుగుండం**

ఆ గాలుల మొత్తం ఇంకా ఎక్కువగా ఉంటే.. అల్పపీడనం ఉన్న చోట గాలులన్నీ కలిసి ఒక వలయాకారంలో తిరుగుతూ ఉంటాయి. పైన ఉన్న మేఘాల నుంచి వర్షాలు కురుస్తాయి. మొత్తంగా అల్పపీడనం మరింత తీవ్రమైతే వాయుగుండంగా మారుతుంది. అది మరింత బలపడితే తుఫాన్‌గా వృద్ధి చెందుతుంది.


**నీటి ఆవిరిని తుఫాన్లు సంగ్రహిస్తాయి**

సముద్రంలో వేడెక్కిన నీటి ఆవిరిని తుఫాన్లు సంగ్రహిస్తాయి. సముద్రంలో ఏర్పడే సుడుల వల్ల చల్లబడి.. దట్టమైన మేఘాలుగా ఏర్పడి తుఫాన్‌తో కలిసి ట్రావెల్ చేస్తాయి. సముద్రంలో సుడుల రూపంలో ఉండే తుఫాన్.. భూ వాతావరణంలోకి రావటాన్నే తీరాన్ని తాకటం అంటారు. తుఫాన్ భూ ఉపరితలాన్ని తాకగానే సుడులు రూపంలో ఉన్న మేఘాలు విచ్ఛిన్నమై భారీ వర్షాలు కురుస్తాయి. సుడులకు కారణమైన గాలులు తీరంపైకి గంటలకు 61 నుంచి 250 కిలోమీటర్ల కంటే వేగంగా ప్రయాణించగలవు.

**తుఫాన్లు పుట్టేది అండమాన్ పరిసరాల్లో**

దక్షిణ భారతదేశంలోని తూర్పు తీరం వరుస తుఫాన్లతో తల్లడిల్లుతూ ఉంటుంది. అక్టోబర్ వచ్చిందంటే చాలు తీర ప్రాంతంలోని ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతూ ఉంటారు. ఎంత పెద్ద వరద వచ్చి ముంచేస్తుందోనని భయపడుతూ ఉంటారు. ఇక ఏటా అక్టోబర్, డిసెంబర్ మధ్య చెన్నై నగరం కష్టాలు చెప్పనలవి కావు. తమిళనాడుని ఆనుకుని ఉన్న రెండు తెలుగు రాష్ట్రాలపై ప్రభావం చూస్తూనే ఉంటాం.. ఇక ఒడిశా, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌గఢ్, బంగ్లాదేశ్ వరకు అట్టుడికించే తుఫాన్లు పుట్టేది తమిళనాడు సమీపంలోని అండమాన్ పరిసరాల్లోనే.. అందుకు కారణం అక్కడి వాతావరణంలో ఉన్న పరిస్థితులే కారణమంటున్నారు వాతావరణ శాఖ నిపుణులు.నైరుతి రుతుపవనాల నిష్క్రమణతో దేశంలో కొనసాగే ఇంట్రా ట్రోపికల్ కన్వర్జెన్సీ జోన్ దక్షిణాది వైపు వచ్చేస్తుంది. దీంతో బంగాళాఖాతంలోని ఉత్తర ప్రాంతంలో వాతావరణం పొడిగా మారుతుంది. దీనికి తోడు ఈశాన్య రుతుపవనాలు బంగాళాఖాతం మీదుగా పయనించేటప్పుడు ఉత్తర ప్రాంతంలో జలాలు చల్లగా మారుతాయి.

# ఆ ఊరి హైస్కూల్‌లో ఏడాదంతా ఒంటిపూటే తరగతులు.. ఒంటి గంటైతే ఫైనల్ బెల్! ఎందుకంటే



నందలూరు : సాధారణంగా అన్ని ప్రభుత్వ బడుల్లో సాయంత్రం 4 గంటల వరకు తరగతులు జరుగుతాయి. 4 తర్వాత పిల్లలు ఇళ్లకు చేరుకుంటారు. వేసవిలో అయితే ఒంటిగంట వరకు తరగతులు జరుగుతాయి. అయితే ఈ ఊరిలో మాత్రం కాలం ఏదైనాసరే మధ్యాహ్నం ఒంటి గంట అయితే చాలు బడి బంద్ అవుతుంది. ఆ హైస్కూల్‌లో తీరే వేరు. ఇక్కడ ఒంటి గంటకే ఫైనల్ బెల్ కొట్టేస్తారు. అన్నమయ్య జిల్లా నందలూరులోని జిల్లా పరిషత్ హైస్కూల్ గురించే మనం చెప్పుకుంటుంది. ఒంటిపూట నడిచే ఏకైక హైస్కూల్‌గా ఇది రికార్డుల కెక్కింది. 1908లో నందలూరులో బోర్డు హైస్కూల్ ఏర్పాటైంది. 1954 లో జిల్లా పరిషత్ హైస్కూ ల్‌గా.. ఆ తర్వాత 1962లో జిల్లా హయ్యర్ సెకండరీ హైస్కూ ల్‌గా రూపాంతరం చెందింది .అలాగే కాలక్రమే ణా ఈ హైస్కూల్ రూపు రేఖలు కూడా మారుతూ వచ్చాయి. ఒకప్పుడు విశాల మైన తరగతి గదులు, లైబ్రరీ, ల్యాబ్, గ్రౌండ్ ఉండేది. అలాగే నాణ్యమైన బోధనకు మారు పేరుగా ఉండేది. ఇక్కడ చ దువుకున్న ఎందరో ఐఏఎ స్‌లుగా ఎదిగారు. అంతటి ఘన చరిత్ర ఉంది. అయితే ప్రస్తుతం మాత్రం ఈ హైస్కూల్‌లో ఉదయం 7.45 గంటలకు తరగతులు ప్రారంభమైతే మధ్నాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తు న్నారు. నందలూరు బస్టాండు నుంచి సౌమ్యనాథ ఆలయానికి వెళ్లే మార్గంలో విశాలమైన స్థలంలో ఈ హైస్కూల్ ఉంటుంది. 1982 నుంచి ఈ హైస్కూల్ వన్నె తగ్గుతూ వచ్చింది. నందలూరులోని జూనియర్ కళాశాలను ఇక్కడికి మార్చారు. సొంతభవనాల నిర్మాణం వరకు ఈ హైస్కూల్‌ను వాడుకుంటామని చెప్పిన ఇంటర్ బోర్డు ఇప్పటి వరకు ఇక్కడే తిష్టవేయించింది. ఇక్కడి నుంచి జూనియర్ కాలేజీని తరలించాలని జెడ్పీ హైస్కూల్ యాజమాన్యం ఎన్నిసార్లు విన్నవించినా కలెక్టర్ల నుంచి స్పందన కరువైంది. మొత్తం 274 మంది విద్యార్థులు ఈ హైస్కూల్‌లో చదువుతుండగా.. వారందరికీ మధ్యాహ్నం ఒంటి గంట వరకు తరగతులు జరుగుతాయి. మధ్యాహ్నం నుంచి ఇంటర్ విద్యార్థులకు ఇక్కడ తరగతులు జరుగుతాయి.దీంతో హై స్కూల్ విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఒంటి పూట తరగతుల వల్ల పూర్తి స్థాయిలో వారికి విద్యాబోధన అందడం లేదు. ఇదిలా ఉంటే జూనియర్ కళాశాల తరలింపును కొందరు జూనియర్ లెక్చరర్లు సైతం వ్యతిరేకించడం గమనార్హం. మండల కాంప్లెక్స్‌కు కాలేజీని తరలిస్తే అక్కడికి ఎస్సీ హాస్టల్ భవనాలు దూరంగా ఉంటాయని, అక్కడికి వెళితే ఇంటర్ బాలికలకు రక్షణ ఉండదని ప్రచారం చేస్తున్నారు. నిజానికి మండల కాంప్లెక్స్ విశాలంగా ఉంటుంది. ఎన్నో ఏళ్లుగా అక్కడే వందలాదిమంది బాలికల బీసీ గురుకుల పాఠశాల అక్కడే ఉంది. జూనియర్ లెక్చరర్ల స్వార్థం కోసం ఈ ప్రక్రియ ఇన్నాళ్లు వాయిదా వేస్తూ వచ్చారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్లు స్పందించి హైస్కూల్‌కు ఒంటి పూట నుంచి విముక్తి కలిగించాలని స్కూల్ ఉపాధ్యాయులు కోరుతున్నారు.

# How Ajit Pawar Holds The Key To D Fadnavis vs E Shinde Chief Minister Race



Mumbai: It has been two days since the Mahayuti alliance of BJP, Shiv Sena and NCP scored a massive victory in the Maharashtra election, but there is no clarity on when the swearing-in ceremony of the new government will be held. The reason is a big question: who will the Chief Minister?While BJP leaders would want Devendra Fadnavis to get the top because of the party's huge contribution in Mahayuti's mammoth score, their Sena counterparts would want the Chief Minister post to stay with Mr Shinde, arguing that his government's policies helped the Mahayuti return to power. The Ajit Pawar-led NCP, sources said, may support Mr Fadnavis for the top post, tilting the scales in favour of the BJP. Of the 232 seats won by the Mahayuti, 132 are with BJP, 57 with Shiv Sena and 41 with the NCP. The leaders of the three parties have said they will sit together and take a decision on the Chief Minister face. The MLAs of the Sena and NCP have elected Mr Shinde and Mr Pawar as their legislature party leader. At the Sena MLAs' meeting, slogans were raised in demand of Mr Shinde as the Chief Minister.Mr Fadnavis, Mr Shinde and Mr Pawar are likely to fly to Delhi today to hold meetings with Union Home Minister Amit Shah. Discussions on rotational Chief Ministership may also be held, it is learnt. The tallest BJP leader in the state and a former Chief Minister, Mr Fadnavis is the frontrunner for the Chief Minister post. The BJP leader, who served in the Eknath Shinde government as a Deputy Chief Minister, is among the key architects of the BJP's stunning strike rate in winning 132 out of the 148 seats it contested. Mr Fadnavis had agreed to play Number 2 in the government, albeit reluctantly, after the Eknath Shinde-led rebellion split the Shiv Sena and brought down the Uddhav Thackeray government despite the BJP holding more numbers in the ruling coalition. BJP leaders, therefore, feel he must now get his due. According to reports, BJP leaders are also against any rotational formula for the top post and want Mr Fadnavis as Chief Minister for five years.Mr Shinde, it is learnt, is reluctant to vacate the Chief Minister post as Sena leaders claim it is his government's policies, including Ladki Bahin, which paved the way for the Mahayuti victory. Sena leader Deepak Kesarkar told the media, "Shiv Sena MLAs feel Shinde should continue in the post because under his leadership the Mahayuti worked very well and performed spectacularly in polls." He added that Mr Shinde, Mr Fadnavis and Mr Pawar will take a unanimous decision on the issue and it will be in Maharashtra's interest.Giving up the Chief Minister post will also expose Mr Shinde to a scathing attack from his former boss and Sena (UBT) chief Uddhav Thackeray. Mr Thackeray has already said that Mr Shinde would have to "work under Fadnavis". So, the Shiv Sena chief would be looking to stay on to win the perception battle and show he is still in charge.Despite scoring a mammoth win, the BJP is 14 short of a majority in the 288-member Assembly. But its tally of 132 has ensured that it needs only one of its allies to form the government. This leaves Eknath Shinde with few bargaining chips to push for the top role as the BJP can easily form the government with support from NCP. Against this backdrop, both the Sena and the NCP will be looking to make the most of the cabinet posts if the BJP insists on claiming the Chief Minister seat. The BJP's national leadership is now brainstorming on the Chief Minister choice with an eye on long-term ramifications and organisational impact. As the leaders travel to Delhi to meet the Home Minister, deliberations could also be held on a rotational formula for the top post.

# Nana Patole Quits As Maharashtra Congress Chief After Poll Rout

Mumbai: Heads have started rolling in Maharashtra after the Opposition's Maha Vikas Aghadi took a massive drubbing in the Assembly polls results declared Saturday. State Congress chief Nana Patole has stepped down after the main Opposition party won just 16 out of the 103 seats it contested. Mr Patole barely scraped through in Sakoli with a margin of just 208 votes.Mr Patole, a former MP, took charge of Maharashtra Congress in 2021 when he replaced Balasaheb Thorat. Under his leadership, the Congress posted a stunning performance in the Lok Sabha election earlier this year, winning 13 out of 17 seats it contested. Scoring the highest among all Maha Vikas Aghadi allies, the Congress under Mr Patole bargained hard during seat-sharing talks ahead of the Assembly election. This led to friction between Congress and Shiv Sena (UBT) and NCP (Sharad Pawar). At one point, there were reports that Team Thackeray had refused to hold seat-sharing talks if Mr Patole was involved.Even two days before election results, Mr Patole's claim that the Maha Vikas Aghadi government formed after the election would be led by the Congress irked Team Thackeray leader Sanjay Raut, who said he would not accept this.Earlier, the Congress described the Maharashtra election results as "unexpected" and "inexplicable". Addressing the media, Congress general secretary Jairam Ramesh said, "There can be no two ways about it that in a targeted manner, the level-playing field, a phrase that the Election Commission often uses, was disturbed. The election results are unexpected, very surprising and inexplicable." He said the party would analyse its performance and the factors behind it.

# Samajwadi Party MP Among 400 Charged For Violence In UP's Sambhal

Four people were killed in violence in Sambhal on SundaySambhal: At least 25 people were arrested and seven cases registered against 400 people after four people were killed in violence over the survey of a mosque in Uttar Pradesh's Sambhal on Sunday. Samajwadi Party MP from Sambhal, Ziaur Rahman Barq, and his party colleague Iqbal Mahmood's son Nawab Suhail Iqbal, are among those who have been charged, officials said.Sambhal witnessed deadly clashes between the locals and the police during a court-ordered survey of the Mughal-era Shahi Jama Masjid on Sunday morning. The mosque is at the centre of a contentious legal battle over claims that it was built on the site of a Hindu temple.The protesters also set some vehicles on fire and threw stones at the police, who used tear gas and batons to disperse the mob.About 20 police personnel were also injured and a constable, who suffered an injury to the head, is said to be critical."Due to Barq's statement earlier, the situation became worse here," Superintendent of Police Krishan Kumar told a press conference.He said they were identifying the protestors using drone footage and that the accused would be charged under the stringent National Security Act (NSA)."A murder case should be registered against them (police personnel) and action should be taken because they fired from private arms and not government arms," he said."Muslims were targeted and killed as part of a conspiracy," the SP leader added.Internet services have been suspended in Sambhal for 24 hours and schools shut on Monday for all students up to Class 12.Officials also barred any outsider, social organization or public representative from entering Sambhal without the orders of the authorities till November 30.Sambhal has been tense since last Tuesday when the Jama Masjid was surveyed on a local court's orders following a petition claiming that a Harihar temple stood at the site.The officials said the survey could not be completed on Tuesday and was planned for Sunday morning to avoid interference with prayers that are usually held in the afternoon.Supporters of the survey argue that it is a necessary step in uncovering historical truths, while critics view it as a provocation that violates the sanctity of religious places as upheld by the Places of Worship Act, 1991.Advocate Vishnu Shankar Jain, who is a petitioner in the case, said the survey team conducted a detailed examination of the site, supported by videography and photography as per the court's directives on Sunday. The survey report is scheduled to be submitted by November 29.




# 'Use of power to create a rift': Rahul Gandhi attacks BJP over Sambhal violence

Rahul Gandhi accused the administration of taking action without listening to all parties, which worsened the situation and led to the deaths of people.Rahul Gandhi, Leader of the Opposition in the Lok Sabha, said on Monday that the BJP's use of power to create a divide between Hindus and Muslims was not in the best interest of either the state or the country. His remarks come a day after violence in Uttar Pradesh's Sambhal resulted in the death of three peeople, including security and administrative personnel. A fourth person, who was injured in the clashes, died in the hospital on Monday."The biased and hasty attitude of the state government on the recent dispute in Sambhal, Uttar Pradesh, is extremely unfortunate. I express my deepest condolences to those who have lost their loved ones in the violence and firing," Rahul Gandhi said in a post in Hindi on X (formerly Twitter).He accused the administration of taking action without listening to all parties, which worsened the situation and led to the deaths of people. He held the BJP government directly responsible for the incident.The BJP's use of power to create a rift and discrimination between Hindu-Muslim communities is neither in the interest of the state nor the country. I request the Supreme Court to intervene in the matter as soon as possible and do justice," Gandhi added. The Lok Sabha MP from Uttar Pradesh's Rae Bareli also appealed for peace and mutual harmony."We all have to join together to ensure that India moves forward on the path of unity and constitution, not communalism and hatred," Gandhi said.Tensions high in SambhalThe district administration has imposed prohibitory orders and restricted 'outsiders' from entering Sambhal till November 30 following the clashes on Sunday.Internet services in Sambhal tehsil were suspended for 24 hours, and the district administration declared a holiday for all schools on Monday.Violence erupted in the district when protesters opposing the survey of the Jama Masjid clashed with security forces. Protesters set vehicles on fire and threw stones at the police, while security personnel resorted to tear gas and batons to disperse the crowd.Tensions had been building in Sambhal since November 19, when a court-ordered survey of the Jama Masjid began, following a petition that claimed that a Harihar temple once stood at the site.The Congress alleges that videos showing direct firing at protesters were evidence of a "well-planned conspiracy" by Adityanath and the BJP-RSS to provoke violence.



# Heavy rain in southern, coastal areas, fog for North India



According to the IMD's rainfall advisory, light to moderate rain is expected in various places of Coastal Andhra Pradesh. Additionally, the IMD has predicted a fall in minimum temperatures nationwideThe IMD predicts that during November 25–27, coastal Tamil Nadu and Puducherry will get heavy to very heavy rainfall, with isolated heavy rainfall expected on November 28. A well-marked low-pressure area over the south-east Bay of Bengal and East Equatorial Indian Ocean is predicted to bring about heavy rainfall and foggy conditions in various places, according to the India Meteorological Department's (IMD) multiple weather advisories for the week. Additionally, the IMD has predicted a low in minimum temperatures in several regions of the nation. Very heavy rain is expected on November 25 and 26 in a few districts, including Thanjavur, Tiruvarur, Nagapattinam, Mayiladuthurai, and Karaikal. On November 26, Pudukkottai is also anticipated to get severe rainfall. Residents and authorities have been urged to exercise caution as the weather system is predicted to deliver severe conditions in the days ahead. For coastal Andhra Pradesh, the IMD has also issued a rainfall advisory, predicting mild to moderate rainfall in numerous locations and isolated heavy downpours from November 27 to 28.Dense fog conditions are predicted to disrupt visibility in northern states, especially in the early morning. For November 27–29, Punjab, Haryana, and Chandigarh are under a fog warning issued by the IMD. While Uttar Pradesh may see similar weather from November 28 to 30, Himachal Pradesh is expected to see heavy fog until November 28. The weather may hamper travel and daily routines, therefore, the residents in impacted areas have been warned to plan ahead and exercise caution. Expectations of rainfall in the plains of the Kashmir valley were sparked by the fresh snowfall that coated the higher reaches of J&K on Sunday, including the well-known tourist resort of Gulmarg. According to officials, there was considerable snowfall in Gulmarg starting Saturday night and continuing throughout Sunday morning.Moderate snowfall was also recorded in Tulail in Bandipora district and Machil and Karnah in Kupwara district. In the meantime, there was some light rainfall in the Kashmiri plains, which included portions of the districts of Budgam and Srinagar.Temperatures in the area decreased as a result of the snowfall in the higher elevations, but the minimum temperature, which had fallen below freezing the previous week, noticeably increased. A low of 4.8 degrees Celsius was recorded in Srinagar, which is about the seasonal average for this time of year.

# SC advocate urges CJI to initiate probe into Jhansi medical college fire



The letter highlighted reports of severe negligence, including the alleged absence of functioning fire extinguishers in the wardSupreme Court, SCDwivedi Emphasised That Accountability Must Be Established And Justice Delivered To The Grieving Families. (Photo: Shutterstock) Supreme Court advocate Amit Dwivedi has written to the chief justice of India, seeking a time-bound inquiry into a blaze in the neonatal intensive care unit of a medical college in Uttar Pradesh that killed 17 infants.In the letter to Chief Justice of India Sanjiv Khanna on Sunday, Dwivedi -- who hails from the Bundelkhand region -- sought the constitution of a panel headed by a retired Supreme Court judge "to conduct a time-bound inquiry into the fire incident in the NICU (neonatal intensive care unit) of the government-run hospital which resulted in the deaths of 15 infants".Thirty-nine newborns were rescued from a devastating fire in the neonatal intensive care unit of Maharani Laxmi Bai Medical College in Jhansi on the night of November 15.While 10 babies died on the night of the fire, seven more succumbed later.The letter highlighted reports of severe negligence, including the alleged absence of functioning fire extinguishers in the ward.Dwivedi emphasised that accountability must be established and justice delivered to the grieving families. "The fire in the NICU is not an isolated incident but a continuation of the systemic failures that plague government healthcare in Bundelkhand."He also accused some government doctors of prioritising private practice over public service, exacerbating the healthcare crisis

# Come To US Before Trump Takes Charge: American Universities?



The American demographic is set to witness a significant changeover geopolitically with the onset of the Donald Trump government. He is set to take charge as the 47th president of the United States this January and related arrangements are underway at the White House and the government administration.In this context, the American universities that are open to International students have made a very interesting communication to the students in view of Trump's onset. They have announced that the students enrolled with them must arrive at their premises before the time Trump takes charge as the president.The universities have communicated that the students must be back on the premises by this January as they should be back by the time Trump is back in power.The last time Trump was elected as President, he enforced strict regulations against immigration students and other populous. He made it hard for international students and natives to get to the US. If he does something similar this time, then students might find it hard to get back to their universities. So, the universities are giving relevant communications to the students in this context.

# Elon Musk Shocked By Indian elections




As is known, India is the largest democratic nation in the world, and holding the elections here is a monstrous task in itself. A whole mechanism has to work synchronously to hold the elections in the country and this is no mean feat either. Well, this election process has now amused billionaire and one of the main men of Donald Trump's counsel Elon Musk.Musk took to Twitter a short while back to announce his amusement on the Indian elections as he seemed astounded by it."While India has completed the election with 640 million voters(64 crore voters), the US is still counting the votes in California" Musk stated earlier. He is amused by the fact that all of India has completed polls while the California state in the USA is still counting the local votes.However, there is a catch here. The USA elections are held through paper ballots and they require the physical counting of votes, while India has EVMs which process the output at the rate of knots. This is the main point of difference here.

# Gujarat Family Dies in US Border Trafficking Scheme!



What could compel a family to risk their lives for an uncertain future? This haunting question arises as we revisit the tragic deaths of the Patel family, who succumbed to a deadly blizzard on January 19, 2022, while attempting to cross the US-Canada border. Jagdish Patel, his wife Vaishaliben, and their two children, Vihangi and Dharmik, were part of an ill-fated group of Indian migrants seeking to enter the United States illegally via the "Donkey route." Now, the conviction of two key players in this smuggling operation, Harshkumar Patel alias Dirty Harry and Steve Shand, sheds light on the grim realities of human trafficking.Harsh Patel, 29, orchestrated the smuggling plan, while Steve Shand, 50, provided transport for the migrants. The duo was convicted on charges of human smuggling, crimes punishable by up to 20 years in prison. The Patels, schoolteachers from Gujarat, had paid the smugglers with hopes of a brighter future in the US but instead became victims of their greed. The courtroom testimonies revealed chilling details, including how survivors battled the icy terrain as others, including the Patel family, were lost to the unforgiving storm.The trial exposed a broader network of illegal migration operations, with witnesses recounting the lure of dreams sold to families in Gujarat. Survivors like Yash Patel recounted their narrow escape, while Rajinder Singh, another key witness, admitted to smuggling hundreds of migrants and profiting immensely from their desperation. Prosecutors condemned the smugglers' greed and emphasized the devastating human cost of their actions, leaving the Patel family's loss as a stark reminder of the dangers involved.As the court delivers justice to the perpetrators, questions linger about the conditions that drive families to such perilous decisions. While this verdict brings some closure, the chilling realities of human trafficking remain. Could the conviction of these two men deter future operations, or is this just the tip of a much larger iceberg?







# ఐపీఎల్ వేలంలో వీళ్లిద్దరినీ ఎవరూ కొనలేదు!



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 18వ సీజన్ కోసం ఆటగాళ్ల వేలం ప్రక్రియ సౌదీ అరేబియాలోని జెద్దాలో ఆదివారం ప్రారంభమైన విషయం తెలిసిందే. ఐపీఎల్ చరిత్రలోనే కనీవినీ ఎరుగని విధంగా ఆటగాళ్లు భారీ ధర పలికారు. తొలి రోజు పది ఫ్రాంచైజీలు కలిసి 72 మంది ఆటగాళ్లను కొనుగోలు చేశాయి. అయితే భారత బ్యాటర్ దేవ్ దత్ పడిక్కల్, డేవిడ్ వార్నర్‌లను ఏ ఫ్రాంచైజీ కొనుగోలు చేయలేదు. టీమిండియా ప్లేయర్ అయిన దేవ్ దత్ పడిక్కల్ కోసం ఏ ఫ్రాంచైజీ బిడ్ దాఖలు చేయలేదు. లెఫ్ట్ హ్యాండ్ టాప్ ఆర్డర్ బ్యాటర్‌గా గుర్తింపు ఉన్న పడిక్కల్ .. ప్రస్తుతం టీమిండియాకు ప్రాతినిధ్యం వహించడం లేదు కానీ దేశవాళీ క్రికెట్‌లో కర్ణాటకకు ఆడుతున్నాడు. 24ఏళ్ల ఈ యువ ఆటగాడు ఐపీఎల్ టోర్నీలో దాదాపు 1500లకుపైగా పరుగులు చేశాడు. ఆయన స్ట్రైక్ రేట్ 123 పరుగులు. 2023లో రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీలకు ఆడాడు. ప్రస్తుత వేలంలో అత్యధికంగా రిషబ్ పంత్ రూ.27కోట్లు, శ్రేయాస్ అయ్యర్ రూ.26.75కోట్లు పలికారు. కానీ రిషబ్, శ్రేయాస్ మాదిరిగా స్టార్ ప్లేయర్ అయిన దేవ్ దత్ పడిక్కల్ మాత్రం ఎంపిక కాలేదు. అలాగే 2009 నుంచి ఐపీఎల్‌లో భాగస్వామిగా ఉన్న డేవిడ్ వర్నర్‌ను కూడా ఏ ఫ్రాంచైజీ కొనుగోలు చేయలేదు. డేవిడ్ వర్నర్ తొలుత ఢిల్లీ క్యాపిటల్, తర్వాత సన్ రైజర్స్ హైదరాబాద్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. మూడు సార్లు ఆరెంజ్ క్యాప్ గెలుచుకున్న వార్నర్..2016లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుకు సారథిగా ఐపీఎల్ టైటిల్ తెచ్చి పెట్టాడు. ఐపీఎల్‌లో బుల్‌గా చెప్పుకునే వార్నర్.. 6565 పరుగులు చేశాడు. ఆయన స్ట్రైక్ రేట్ 140 పరుగులు.

# ఐపీఎల్ వేలంలో వెంకటేశ్ అయ్యర్ కు ఎవరూ ఊహించని ధర



లెఫ్ట్ హ్యాండ్ విధ్వంసక బ్యాటర్ వెంకటేశ్ అయ్యర్ కు ఐపీఎల్ మెగా ఆక్షన్-2025లో ఊహించని ధర పలికింది. వెంకటేశ్ అయ్యర్ కనీస ధర రూ.2 కోట్లు కాగా... అతడిని కోల్ కతా నైట్ రైడర్స్ రూ.23.75 కోట్లకు సొంతం చేసుకుంది. వెంకటేశ్ అయ్యర్ కోసం కేకేఆర్ తో పాటు లక్నో సూపర్ జెయింట్స్ కూడా పోటీపడింది. మధ్యలో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు కూడా ఎంటర్ కావడంతో వెంకటేశ్ అయ్యర్ రేటు అమాంతం పెరిగిపోయింది. ఇవాళ్టి వేలంలో ఇది మూడో అత్యధిక ధర. రిషబ్ పంత్ రూ.27 కోట్లతో నెంబర్ వన్ స్థానంలో ఉండగా... శ్రేయాస్ అయ్యర్ రూ.26.75 కోట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. అయితే, వెంకటేశ్ అయ్యర్ కు ఇంత రేటు అనవసరం అని క్రికెట్ పండితులు వ్యాఖ్యానిస్తున్నారు. కేకేఆర్ ఫ్రాంచైజీ అతడి కోసం చాలా ఎక్కువ ఖర్చు పెట్టిందని ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ ఇయాన్ మోర్గాన్ అభిప్రాయపడ్డాడు. వెంకటేశ్ అయ్యర్ గత సీజన్ లో కోల్ కతా నైట్ రైడర్స్ జట్టుకే ఆడాడు. అయితే ఇటీవల అతడిని ఫ్రాంచైజీ విడుదల చేసింది. ఇప్పుడు భారీ ధరతో మళ్లీ సొంతం చేసుకుంది.

# ఐపీఎల్ వేలంలో పంత్ కు రికార్డు ధర... చిన్ననాటి కోచ్ ఏమన్నాడంటే...!

టీమిండియా వికెట్ కీపర్ బ్యాట్స్ మన్ రిషబ్ పంత్ ఐపీఎల్ వేలంలో చరిత్ర సృష్టించడం తెలిసిందే. ఇవాళ సౌదీ అరేబియాలోని జెడ్డా నగరంలో ప్రారంభమైన వేలంలో రిషబ్ పంత్ కు రికార్డు స్థాయిలో రూ.27 కోట్ల ధర పలికింది. ఈ లెఫ్ట్ హ్యాండ్ డాషింగ్ క్రికెటర్ ను లక్నో సూపర్ జెయింట్స్ కొనుగోలు చేసింది. ఐపీఎల్ చరిత్రలో ఓ ఆటగాడికి పలికిన అత్యధిక ధర ఇదే. కాగా, పంత్ కు రికార్డు ధర పలకడంపై చిన్ననాటి కోచ్ దేవేంద్ర శర్మ స్పందించారు. పంత్ ఈ స్థాయికి ఎదగడం పట్ల గర్విస్తున్నానని తెలిపారు. "పంత్ నిజంగా స్టార్ ప్లేయర్ అనిపించుకున్నాడు.

# చరణ్, కియారా పర్పుల్ లవ్.. థర్డ్ సింగిల్ ఎప్పుడంటే?

టాలీవుడ్ స్టార్ హీరో రామ్ చరణ్, కోలీవుడ్ ప్రముఖ దర్శకుడు శంకర్ కాంబోలో గేమ్ ఛేంజర్ మూవీ తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే షూటింగ్ పూర్తవ్వగా.. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 10వ తేదీన సినిమా రిలీజ్ చేయనున్నట్లు ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు.ఆర్ఆర్ఆర్ తర్వాత చరణ్ సోలోగా యాక్ట్ చేస్తున్న సినిమా కావడంతో మెగా ఫ్యాన్స్ గేమ్ ఛేంజర్ కోసం ఎంతగానో వెయిట్ చేస్తున్నారు. చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ కియారా హీరోయిన్ గా నటిస్తున్నారు. తెలుగమ్మాయి అంజలి కీలక పాత్ర పోషిస్తున్నారు. శ్రీకాంత్, ఎస్ జే సూర్య, సునీల్, సముద్రఖని ముఖ్యమైన రోల్స్ లో కనిపించనున్నారు.భారీ బడ్జెట్ తో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై దిల్ రాజు నిర్మిస్తున్నారు. అయితే ఆ మధ్య కాస్త సైలెంట్ గా ఉన్న గేమ్ ఛేంజర్ మేకర్స్.. ఇప్పుడు వరుస అప్డేట్స్ తో సందడి చేస్తున్నారు. ఇప్పటికే మూవీ నుంచి రెండు సాంగ్స్, టీజర్ రిలీజ్ చేశారు. ఆడియన్స్ లో మూవీపై మంచి అంచనాలు క్రియేట్ చేశారు. పాజిటివ్ బజ్ కూడా సృష్టించారు.ఇప్పుడు ఎంతగానో ఎదురుచూస్తున్న గేమ్ ఛేంజర్ థర్డ్ సాంగ్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. మూడో పాటను నవంబర్ 28న రిలీజ్ చేయబోతున్నట్టు ఆదివారం ఉదయం ప్రకటించారు. అదే సమయంలో కొత్త పోస్టర్ కూడా రిలీజ్ చేశారు. అందులో చరణ్, కియారా పర్పుల్ కలర్ ఔట్ ఫిట్స్ లో ఓ రేంజ్ లో కనిపిస్తున్నారు. అందరినీ ఎంతో ఆకట్టుకుంటున్నారు.ప్రస్తుతం చరణ్, కియారా పోస్టర్ తెగ చక్కర్లు కొడుతోంది. పోస్టర్ చాలా కూల్ గా ఉందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. బ్యాక్ గ్రౌండ్ అదిరిపోయిందని, టాలీవుడ్ సూపర్ హిట్ మెలోడీ సాంగ్ ఆన్ లోడింగ్ అంటూ సందడి చేస్తున్నారు. కచ్చితంగా సాంగ్ చార్ట్ బస్టర్ గా నిలుస్తుందని.. వెయిటింగ్ ఫర్ సాంగ్ అని చెబుతున్నారు.అయితే ఆ సాంగ్ కు సంబంధించి ఇప్పటికే గేమ్ ఛేంజర్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్ బజ్ క్రియేట్ చేశారు. లిరిసిస్ట్ రామ జోగయ్య శాస్త్రి హైప్ సృష్టించారు. తమన్ నుంచి వచ్చిన బెస్ట్ సాంగ్స్ లో ఒకటి అని తెలిపారు. దీంతో అంతా మంచి అంచనాలు పెట్టుకున్నారు. మరి గేమ్ ఛేంజర్ నుంచి రానున్న మెలోడీ సాంగ్ ఎలా మెప్పిస్తుందో చూడాలి.




# సంక్రాంతి రేసు నుంచి తప్పుకున్న స్టార్ హీరో

2025 సంక్రాంతి సందర్భంగా టాలీవుడ్ నుంచి రామ్ చరణ్, శంకర్ కాంబోలో రూపొందుతున్న గేమ్ ఛేంజర్, నందమూరి బాలకృష్ణ హీరోగా బాబీ దర్శకత్వంలో రూపొందుతున్న 'డాకు మహారాజ్', వెంకటేష్, అనిల్ రావిపూడి కాంబోలో రూపొందుతున్న 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలు రాబోతున్న విషయం తెలిసిందే. ఈ మూడు సినిమాలు మాత్రమే కాకుండా తమిళ్ నుంచి అజిత్ హీరోగా నటిస్తున్న గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమా సైతం సంక్రాంతికి రాబోతుందని ప్రకటన వచ్చింది. ఈ ఏడాది దసరాకు రావాల్సిన అజిత్ సినిమాను సంక్రాంతికి వాయిదా వేయడం జరిగింది. ఇప్పుడు సంక్రాంతి నుంచి ఆ సినిమా తప్పుకుందనే వార్తలు వస్తున్నాయి.దసరా, దీపావళి బరి నుంచి తప్పుకున్న కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ మూవీ 'గుడ్ బ్యాడ్ అగ్లీ' సినిమా సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది అంటూ ఆ మధ్య అధికారిక ప్రకటన వచ్చింది. తాజాగా సినిమాను నిర్మిస్తున్న మైత్రి మూవీ మేకర్స్ నుంచి విడుదల విషయంలో క్లారిటీ వచ్చింది. అజిత్‌తో తాము తీస్తున్న సినిమా షూటింగ్ ఇంకాస్త బ్యాలన్స్ ఉందని, వచ్చే ఏడాది సంక్రాంతికి సినిమా రావడం సాధ్యం అయ్యే పని కాదని చెప్పుకొచ్చారు. చెన్నైలో జరిగిన పుష్ప 2 వైల్డ్ ఫైర్ ఈవెంట్‌లో భాగంగా మైత్రి మూవీ మేకర్స్ నిర్మాతల్లో ఒకరు 'గుడ్ బ్యాడ్ అగ్లీ' సినిమా విషయమై స్పందించారు. సంక్రాంతి రేసు నుంచి తప్పించినట్లు ప్రకటించారు.మైత్రి మూవీ మేకర్స్ తెలుగు లో దాదాపు అందరు స్టార్ హీరోలతో సినిమాలు తీయడం జరిగింది. ఇప్పుడు వారి దృష్టి బాలీవుడ్, కోలీవుడ్‌పై ఉంది. కోలీవుడ్‌లో అజిత్‌తో ఇప్పటికే ఈ సినిమాను షురూ చేసిన మైత్రి వారు కొన్ని కారణాల వల్ల చాలా లేట్ చేస్తున్నారు. అజిత్ ఏ సినిమా అయినా చాలా స్పీడ్‌గా చేస్తారు. కానీ ఈ సినిమా విషయంలో ఎక్కడో తప్పు జరుగుతుందని, అందుకే ఆలస్యం అవుతుందనే పుకార్లు షికార్లు చేస్తున్నాయి. తమిళ్ సినీ అభిమానులతో పాటు తెలుగు ప్రేక్షకులు సైతం మైత్రి వారి సినిమా కావడంతో గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమా కోసం ఆసక్తిగా ఎదురు చూస్తూ ఉన్నారు.సంక్రాంతికి ఉన్న పోటీ నేపథ్యంలో తప్పుకున్నారా లేదంటే షూటింగ్ ఆలస్యం కారణంగా సంక్రాంతి బరి నుంచి తప్పుకున్నారా అనే విషయంలో మైత్రి మూవీ మేకర్స్ వారు క్లారిటీ ఇవ్వాల్సి ఉంది. తమిళ్ లో పెద్దగా పోటీ లేని కారణంగా సంక్రాంతికి అక్కడ విడుదల అయితే కచ్చితంగా మంచి వసూళ్లు నమోదు అవుతాయి. కానీ తెలుగు రాష్ట్రాల్లో మాత్రం కచ్చితంగా జీరో స్థాయిలో వసూళ్లు ఉంటాయి. అందుకే సంక్రాంతికి తెలుగు రాష్ట్రాల్లో విడుదల సాధ్యం కాదనే ఉద్దేశ్యంతో మొత్తంగా మైత్రి వారు వాయిదా వేసి ఉండవచ్చు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అసలు విషయం ఏంటి అనేది తెలియాల్సి ఉంది.



# సీనియర్..జూనియర్లతో మీనాక్షి ఆట!



మీనాక్షి చౌదరి ఫుల్ స్వింగ్ లో ఉన్న సంగతి తెలిసిందే. సక్సెస్ లు మీద సక్సెస్ లు కొట్టుకుంటూ దూసుకు పోతుంది. 2024లో ఆరు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాగా, వాటిలో మూడు చిత్రాలు బ్లాక్ బస్టర్ అయ్యాయి. గోట్, మట్కా, మెకానిక్ రాకీ లాంటి సినిమాలు మాత్రం అంచానలు అందుకోవడంలో విఫలమయ్యాయి. అయినా వైఫల్యాలు ఏవీ ఆమె కెరీర్ కి బ్రేక్ వేయలేదు. వాటి ఫలితాలతో సంబంధం లేకుండా కొత్త ఛాన్సులు అందుకుంటుంది.ప్రస్తుతం అమ్మడు సీనియర్ హీరోలు..జూనియర్ హీరోలు అందరితోనూ కలిసి నటిస్తుంది. మెగాస్టార్ చిరంజీవి నటిస్తోన్న విశ్వంభరలో ఓ కీలక పాత్ర పోషిస్తుంది. అలాగే విక్టరీ వెంకటేష్ సరసన సంక్రాంతికి వస్తున్నాంలో నటిస్తోంది. బాలకృష్ణ 110వ చిత్రంలోనూ ఎంపికయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇలా ముగ్గురు సీనియర్లను దాదాపు కవర్ చేసినట్లే. ఇక మిగిలింది కింగ్ నాగార్జున ఒక్కరే. అమ్మడు దూకుడు చూసి ఏ క్షణమైనా నాగ్ పిలిచి అవకాశం ఇచ్చే ఛాన్స్ ఉంది.ఇక యంగ్ హీరోల గురించైతే చెప్పాల్సిన పనిలేదు. వరుస విజయాలు దక్కించుకోవడంతో యంగ్ హీరోలకు లక్కీ హీరోయిన్ గా మారిపోతుంది. నాగచైతన్య -కార్తీక్ దండు చిత్రంలో మీనాక్షినే హీరోయిన్ గా అనుకుంటున్నారు. అలాగే నేచురల్ స్టార్ నాని, శర్వానంద్, నితిన్ సహా చాలా టైర్-2 హీరోలంతా మీనాక్షిని తమ తదుపరి సినిమాల్లో భాగం చేయాలని ఆసక్తి చూపిస్తున్నారు. నేచురల్ పెర్ఫార్మర్ గా మంచి పేరును కెరీర్ ఆరంభంలోనే సంపాదించింది.ఆమెలోని ట్యాలెంట్ ని త్రివిక్రమ్ ముందే పసిగట్టాడు. మీనాక్షి తొలి సినిమా రిలీజ్ సమయంలో ఆమె భవిష్యత్ ని ఊహించి చెప్పాడు. అగ్ర హీరోయిన్ గా ఎదుగుతుందని ముందే జోస్యం చెప్పారు. ఆయన చెప్పినట్లే చాలా వేగంగానే స్టార్ లీగ్ లో స్థానం సంపాదించింది. అందుకే తెలుగుతో పాటు తమిళ్ లోనూ అవకాశాలు అందుకుంటోంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM